R. L. cgd.80NH.N 1.

50th Year of Publication పబ్లిషర్ 50 వ సంవత్సరం స్వర్ణోత్సవ సంవత్సరం శుక్రవారం 4-7-1980

శ్రీ వెంకటేశ్వర
ఫోటో స్టేట్
కాపియింగ్ సెంటర్
జ్ఞానాలయం - నెల్లూరు-3
జెరాక్స్ ఫోటో స్టేట్
టూప్లికేటింగ్
స్పెషల్ : తెలుగు, ఇంగ్లీషు
ఫోన్ నెం : 2139
అన్నిరకములైన డాక్యుమెంట్లు,
మార్కుల జాబితాలు, లైసెన్సులు

జనార్ధన్

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 51 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 27

నెల్లూరు సుందర్ డీలక్స్‌లో
4—7—80 నుండి
ఉదయం ఆటతో ప్రారంభం

చేసిన బాసలు

గోదన్‌దాసు, అయ్యప్రభ,
మురళీమోహన్, మాధవి,
సత్యనారాయణ, బుచ్చిబాబు
నటించిన పూర్ణ చిత్రం

ఏమి భక్తి! ఏమి భక్తి!!

సంజయ్ చితాభస్మాన్ని పుణ్యానదుల్లో కలిపారు- సమాధిని పూజించడానికి ఢిల్లీకి పయనమవుతున్నారు!

సంజయ్ గాంధీ విషాదమరణం బద్ధ శత్రువునుకున్న వారి హృదయాలను కూడా కలచివేసింది; లోక వదితవ్రులను చేసింది; స్తంభీభూతులను గావించింది. వ్యక్తిమీదవున్న ప్రేమాభిమానాలకంటే, చావు సంభవించిన తీరు మనిషిని వ్రతి ఒక్కరు కాదవటిపోయారు. చేతికందిన కొడుకును పోగొట్టుకున్న ఇందిరాగాంధీ పట్ల, ప్రతిఒక్కరూ సానుభూతి చూపారు ఏ ఆదికారమోదా లేకపోయినా, ప్రధాని పుత్రుడు కాబట్టి రాజలాంఛనాలతో అంత్య క్రియలు జరిగినా ఎవ్వరూ ఆంతగా ఆక్షేపణగా తీసుకోలేదు.

కాని సంజయ్ మరణాన్ని ఇం. కాం. పార్టీ నాయకులు వుపయోగించుకుంటున్నతీరును చూస్తేమాత్రం విచారం కలుగుతుంది. ఆ కీర్తిశేషునివల్ల భక్తిప్రవత్తులు, ప్రేమానురాగాలు ప్రదర్శించడంలో వుచితానుచితాలను వదలి పోటీపడడంకూడా విస్మయ హేతువవుతుంది. అయినవట్ల నిజంగా భక్తిప్రవత్తులున్నవారున్నారు; ప్రేమానురాగాలు కల్గినవారన్నాడు; ఆయన భవిష్యత్తుతో తమ భవిష్యత్తు ముడివడినవారన్నారు. అటువంటివారు ఏమి చేసినా సహజంగా వుంటుంది; విమర్శ అతికంగా వుంటుంది. కాని సంజయ్‌అంటే సరిపడనివారు ఎక్కడలేని భక్తిని చొంక దోస్తే ఎబ్బెట్టుగానేకాదు, ఎగతాళిగాకూడా వుంటుంది; అదంతా ప్రధాని ఇందిరాగాంధీ మెప్పుకోసం, ఆమెదృష్టిని ఆకర్షించడం కోసం చేసినట్లుంటుంది. ఇప్పుడు దేశంలో అదే జరుగుతున్నదేమోనవిపిస్తుంది.

సంజయ్ అస్థికలను ఆయన అన్న రాజీవ్‌గాంధీ త్రివేణి సంగమంలో కలిపాడు. అది మన హిందూ సాంప్రదాయం. అదేవిధంగా ప్రతిరాష్ట్రంలో ప్రతినదిలో కలవడం జరిగింది. పూర్వం గాంధీజీ అస్థికలు నిమజ్జనంగావించబడ్డాయి. అట్లనే ప్రప్రథమ ప్రధాని నెహ్రూ చితాభస్మం, వ్రతపూర్వకమైన ఆయనకోర్కెమేరకు కలవడం, వెదజల్లడం జరిగింది. కాని గాంధీ నెహ్రూలతో సంజయ్‌గాంధీని పోల్చగలమా? ఒకరు జాతిపిత, ఇంకొకరు నవభారత నిర్మాత. వారి సేవా త్యాగాలు, వారి వ్యక్తిత్వాలు. వారి జనరంజకత పోలికకు అతీతమైనవి. ఆనాయకులకు సంబంధించి ఏదిచేసినా దేశం వారి ముఖం తీర్చుకున్నట్లుగా భావించబడింది. అటువంటిభావన సంజయ్ విషయంలో కలుగుతుందా? ఆక్షేపించడంకాదు, ఆసూయచెందడంకాదు; ఆలోచనకు తీసుకోదగిన అంశమనిమాత్రమే ఈ పరిశీలకుని అభిప్రాయం.

మనరాష్ట్రంలో సంజయ్ అస్థినిమజ్జనం వికర్షణీయంగా జరిగింది. హైదరాబాదులో విదేశాంగమంత్రి పి. వి. న్యాయశాఖ మంత్రి శివశంకర్, గోదావరిలో ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి; కృష్ణలో కోనేరు రంగారావు తదితర మంత్రులు ఈ కార్యక్రమానికి అధ్వర్యం వహించారు. ఆయా ప్రాంతాలలో వున్న కాసనసభ్యులందరూ హాజరయ్యారు. అన్ని చోట్ల ఉపన్యాసాలు జరిగాయి. ఇటువంటి సందర్భాలలో అవి అసహజమైనవికావు.

అదికాక మరొక విశేషకార్యక్రమాన్ని, ఏరాష్ట్రికాసనసభ ఇం. కాం. పార్టీచేవట్టని కార్యక్రమాన్ని మనరాష్ట్రికాంగ్రెస్ పార్టీ తలపెట్టింది. 8 వేది రెండువందలమంది కాసనసభ్యులు గుంపుగా ఢిల్లీకి బయలుదేరి పోతారట. సంజయ్‌గాంధీ సమాధిని పూజిస్తారట. అక్కడనుండి నేరుగా ప్రధాని ఇందిరాగాంధీవద్దకుపోయి స్వయంగా సంతాపం తెలియజేస్తారట. దీనికోసం పార్టీసభ్యులందరికీ ఒక సర్కులర్ జారీ జేసింది; ఆంధ్రప్రదేశ్ ఎక్స్‌ప్రెస్‌లో రెండు ఫస్ట్‌క్లాసు, ఒక ఎ. సి. కోచి రిజర్వ్ చేయబడ్డాయటకూడా.

సంజయ్ మరణవార్త తెలియగానే ఇందిరాగాంధీతో, సంజయ్‌గాంధీతో, లేదా ముఖ్య అనుచరులతో స్వంత పరిచయమున్న మంత్రులు, కాసనసభ్యులు ఢిల్లీకి పోయారు; ఆయన అంత్యక్రియల్లో పాల్గొన్నారు; చెప్పవలసిన వారందరికీ సంతాపం తెలిపి వచ్చారు. మళ్ళీ ఈ గుంపు ప్రదర్శనం ఎందుకు? అది అనవసరంగదా? హాస్యాస్పదంగా తోచడంలేదా?



24 వేది సంజయ్‌గాంధీ స్మృతికి సంతాపసూచకంగా
నెల్లూరులో జరిగిన పెద్ద పూరేగింపు

ఉదర పోషణార్థం బహురూపవేషం; ఈ టి కోసం కోటివిద్యలనే సామెత లున్నాయి మనకు. వాటిని రాజకీయాలకు అన్వయింపజేసుకొని అర్థం చేసుకుంటే ఇటువంటి కార్యకలాపాలు, కార్యక్రమాలు ఆక్షేపణీయం కావేమో! అయినా మన వాళ్ళకు ఏమిభక్తి, ఏమిభక్తి!!

*

PHONE : 1843

S. S. C. 1981 March Batch
Admissions 25-6-80 Classes 10-7-80

S. S. C. 1980 Sep. Batch
Admissions 25-6-80 Classes 10-7-80

★

★ School కు పోవు విద్యార్థులకు అనుకూలముగా Timings కలవు.

★ Weekly Tests and Progress Cards.

★ 1977 లో కాని లేక అంతకు పూర్వముకాని S.S.C. Pass అయినవారు 1981 B.A./B.Com (Final) కు అర్హులు.

★ ఏ విద్యార్థత లేకున్నా, Andhra Universily B. A./B. Com లకు appear కావచ్చు Postal Tuition కలదు.

—CORRESPONDENT

★

RAJU TUTORIALS

H. O.
Near V. R. College,
Nellore.

B. O.
Opp. Fish Market,
Nellore.

శ్రీ సర్వోదయా ఐ. టి. ఐ.

(రాష్ట్ర, భారత ప్రభుత్వములచే గుర్తింపు పొందిన సంస్థ)

బారకాసు - నెల్లూరు-524 001

8 వ తరగతి, 10 వ తరగతి ప్యాసు అయిన విద్యార్థులకు
ఉద్యోగములు గ్యారంటీగావచ్చు కోర్సులు

డ్రాప్స్‌మెన్ సివిలు, ఫిట్టరు, మోటారు మెకానిక్

మా డ్రాప్స్‌మెన్ సివిలు మొదటిబ్యాచ్‌కి భారత ప్రభుత్వమువారు తే 17-7-80 ది నుండి మా I. T. I. బిల్డింగులో పరీక్షలు జరుపుచున్నారు.

డ్రాప్స్‌మెన్ సివిలులో స్త్రీలకు ప్రత్యేకముగా క్లాసులు నిర్వహింపబడును. తే 15-7-80 ది లోగా అయిదురూపాయలు చెల్లించి ప్రాస్పెక్టస్ పొందండి. రాష్ట్ర ప్రభుత్వమువారి నిబంధన ప్రకారం స్థయిపండు ఇవ్వబడును.

గమనిక : తల్లిదండ్రుల కోరికపై మా సర్వోదయా కాన్వెంటులో L. K. G. మొదలు 7 వ తరగతి వరకు ఆదనముగా ఒక్కొక్క సెక్షను ఏర్పాటుచేసినాము. అడ్మిషన్లు తే 30-7-1980 ది వరకు తీసుకొనబడును.

రొజేరియన్ హొమ్మెన సుబ్రహ్మణ్యం
ప్రెసిడెంట్
Phone No. : 335, 738

రుక్మిణీ కల్యాణం రోజులే నయం!

రైల్వే బడ్జెట్ ద్వారా బాధకలిగినా, జనరల్ బడ్జెట్ ద్వారా ఉపశమనం కలిగింది. జీవన సుఖమయం కావడానికి ఇదికొంత తోడ్పడుతుంది. కాని జీవనమే కనాకష్టమైన వారి సంగతి? దారిద్ర్యరేఖ క్రింద 40 మొదలు 60 శాతంవరకు జనం మన దేశంలో వున్నారని అంటున్నారు వీరికి మోక్షం ఎన్నటికి?

కటిక దరిద్రులు చాలా ఎక్కువగా పల్లెలలో వున్నారు. ఆ స్త్రీలలో కొన్నికోట్ల

చుండి జగన్నాథం

మంది. వీరూ పల్లెలలో జీవనంజరగక వున్నవారే. గ్రామాలలో వ్యవసాయం, వ్యవసాయేతర వృత్తులు, పరిశ్రమలు, చిన్నవి, పెద్దవి... స్వయం పరిశ్రమపై ఆధారపడ్డ వ్యక్తిగత ... ఎన్నో వున్నవి

అన్నీ చేస్తామంటారు. చివరకు ఏది ... ఆ రేఖ (దారిద్ర్యపు రేఖ) కు పైన వున్నవారే లాభిస్తున్నారు. వారికి రేఖ క్రింద గలవారి ఆదాయాలకు అంతరం పెరిగిపోతున్నది. అని అందరు అంగీకరించే స్థితి ఏర్పడింది.

ఆర్థికంగా మనదేశపు నర్తీ దానం చేయగల ప్రవీణులు లేనట్టుందామా, వున్నా వారిసలహాలకు విలువలేదనుకుందామా?

'రుక్మిణీ కల్యాణం' రోజులేనయమా? అగ్నిద్యోతనుని రుక్మిణి సందేశాన్ని కృష్ణపరమాత్మకు అందజేయడానికి పంపగానే వాసుదేవుడేమన్నారు, ఏమని స్వాగతం పలికినారు? "ఎవ్వని దేశము దుననికి, ఎవ్వని చే కుశలంబుగలగు, మీ రెవ్వని రాజ్యమందు ప్రజలెల్లసుఖింతురు వారు మత్ప్రియుండు" అని సంబోధించి, "నీతలపుననగల మేలొనరించు ధీమణీ" అన్నారు.

ఇప్పటికైనా అందరూ కలిసి అందరినీ రక్షించే మార్గాన్ని కనిపెడితే దన్యులం. ఈ సందర్భంలో జనతాపార్టీ అధ్యక్షులైన చంద్రశేఖర్ బాధ్యతగలిగిన ప్రతిపక్ష నాయకునిగా దేశనిర్మాణం విషయమై పలికిన పలుకులు సమయోచితమైనవి, సదుద్దేశ్యంతో కూడినవి.

• • •

అంతర్జాతీయ రంగాన, పాత పేచీలు సమసిపోయే సమయానికి కొత్తవి అవతరిస్తున్నవి: మనకు రష్యాయేకాక అమెరికా కూడా ఆయుధాలను ఇవ్వదలచుకున్నది. ఇందులో 62 లాంచర్లు, 630 ప్రాక్టిస్ మిసైల్, 3724 రెగ్యులర్ Tow మిసైల్ వుంటవి. మూల్యం స్వల్పం! 32 మిలియన్ల డాలర్లు. ఇండియామీదకు టాంకులువస్తే ఎదిరించడానికి ఇవి తోడ్పడుతవి. ఇండియా-అమెరికా స్నేహం వృద్ధి కివస్తుంది.

ఇదివరకే రష్యాతో మనకు సాయుధ సప్లయి ఒప్పందం కుదిరివున్నది. అందువలన అమెరికన్ సాధనాలు చివరకు రష్యన్ 'సలహాదార్ల' చేతుల్లోకి పోవా? అనే ప్రశ్న ఎదురైనది. 'పోవు' అని సమాధానపరచుకున్నారు. ఎందుకంటే రష్యన్ 'సలహాదార్లు' ఇండియాలో వుండరు. ఇండియా అందరిపద్ద ఆయుధ సాయన్ని పొందుతుంది గనక, ఇండియాకు కీపకాలను ఇవ్వడంలో అపాయమేమీలేదని, అమెరికన్లు తృప్తిపడినారు.

° ° °


— కొరవ 10వ పేజీలో

సంజయ్ స్థానాన్ని పూరించగలవారెవరు?

ప్రధాని ఇందిరాగాంధీవద్ద సంజయ్ స్థానాన్ని పూరించగలవారెవరు? యూత్ కాంగ్రెస్‌కు సంజయ్ వారసుడెవరు?

సంజయ్ విషాదమరణ సమయంనుండి, ఇందిరాకాంగ్రెస్ వర్గాలలో కలవర పెడుతున్న ప్రశ్నలివి. ఆరెండు ప్రశ్నలేకాదు, మూడవదికూడా ఒకటుంది. సంజయ్ రాజకీయంతో సరిపడక, ఇందిరాగాంధీకి దూరమైన వివిధ పార్టీలలో ముఖ్యంగా అర్స్ కాంగ్రెస్‌లోని కాంగ్రెస్‌వారుల ఇం.కాం.లోకి వస్తారా అనేదికూడా ఊహాగానంలో పడింది.

సంజయ్ హఠాన్మరణం వ్యక్తిగతంగా ఇందిరాగాంధీకి, సమష్టిగా యూత్ కాంగ్రెస్‌కు తీరని వెల్తిని కల్గించాయి. వయస్సులో చిన్నవాడైనా ఇందిరాగాంధీకి ఆయన కొండంత అండగా, కుడిభుజంగా వున్నారు. ఏ విషయమైనా అరమరలు లేకుండా సంప్రతించడానికి, సలహావడానికి ఇందిరాగాంధీకి సంజయ్ ఒక్కడే వుండినారు. సంజయ్ అంటే ఆమెకు పుత్రవాత్సల్యమేకాదు, అతని సలహా అంటే ఆమెకు అంత విశ్వాసం, అంతనమ్మకం. ఎమర్జెన్సీకి ముందు, ఎమర్జెన్సీలో పరిస్థితి వేరు; జనతా ప్రభుత్వంలో, ఆ తర్వాత పరిస్థితివేరు. జనతా ప్రభుత్వంలో ఆతనొక దుర్మార్గుడుగా, దుష్టశక్తిగా అగుపడిచబడ్డాడు; అనేక కేసులలో ఇరికించబడ్డాడు; జైల్లో వేయబడ్డాడు; అనేక అపవాదులకు గురిచేయబడ్డాడు. వాటన్నిటిని మౌనంగా భరించడమేకాకుండా, ధైర్యంగా ఎదిరించి నిలబడ్డాడు. ఇందిరాగాంధీని శారీరకంగా, మానసికంగా జనతాప్రభుత్వం వేధించినపుడు, తనతల్లికి అన్నివిషయాల్లో అన్ని సమయాల్లో అండగా నిలిచాడు సంజయ్. జనతాప్రభుత్వాన్ని, ఆ పిమ్మట చరణ్‌సింగ్ ప్రభుత్వాన్ని పడగొట్టడంలో, లోక్‌సభ మధ్యంతర ఎన్నికలకు మార్గాన్ని ఏర్పరచడానికి సంజయ్ రాజకీయచతురత, అఖండ మేధాశక్తి కారణమన్నారు. బద్ధ



జగదీశ్ టైట్లర్

శత్రువైన చరణ్‌సింగ్‌ను, ఇందిరా గాంధీపతనానికి కారకుడైన జగ్జీవన్‌రామ్‌ను (ఆయన కుమారుని ద్వారా అనుకోండి) తనచుట్టూ తిప్పుకోగలిగిన ప్రజ్ఞావంతుడు సంజయ్‌గాంధీ.

అంతేకాదు, లోక్‌సభమధ్యంతర ఎన్నికలలో, అసెంబ్లీ శాసనసభ ఎన్నికలలో సంజయ్ కీలకమైన పాత్ర వహించాడు. అభేద్యుడుగా అవతరించాడు. లోక్‌సభలో గెలిచి యూత్ఓమంది తనవారైన యువకులను గెల్పుకోగలగడమేకాక, అనేక రాష్ట్రశాసనసభల్లో అధికసంఖ్యలో యువకులకు ప్రాతినిధ్యం కల్పించి, ముఖ్యమంత్రులనుచేసి, తన అధికృతను చాటుకొన్నాడు. అంతేకాదు దేశంలో ఎవరైనా, ఎంతపెద్దవారైనా, ఎంత కొమ్ములు దిరిగినవారైనా తన సమ్మతి, సానుభూతి లేకుండా అధికారంలో వుండలేరని, అధికారానికి రాలేరనే వాతావరణాన్ని కల్పించాడు. పాతకు స్వస్తి, కొత్తకు స్వాగతం పలికాడు, వృద్ధుల స్థానంలో యువకులను ప్రతిష్ఠించాడు ఒక్కమాటలో చెప్పాలంటే సంజయ్ యువనాయకుడేకాదు, యుగనాయకుడని కూడా అనిపించుకున్నాడు. అటువంటి సంజయ్ అకస్మాత్తుగా అనువులు బాస్తే, ఇందిరాగాంధీ ఆ లోటును ఎట్లా భరించాలి? ఎట్లా పూడ్చుకోవాలి? ఏమి చేయాలి?

అసలు సంజయ్ లోటును ఆమె ఇంతలో పూడ్చుకోగలదా? సందేహమే. హఠాత్తుగా సంభవించిన ఈ విపత్తును ఆమె వూహించినదికాదు; విరాగినికాలేదు. ధైర్యంగా, స్థైర్యంగా, నిబ్బరంగా పుత్రవియోగాన్ని భరించింది; తనను ఓదార్చ వచ్చినవారిని తాను ఓదార్చింది. భగవంతుడు ఆమెకు ఆశక్తినిచ్చినందుకు దేశంసంతోషపడాలి. కాని, ఆమె తన విశ్వాసాన్ని వుంచదగిన వ్యక్తి ఈనాడు పార్టీలో ఎవ్వరూ లేరంటున్నారు. తనమనసును విప్పిచెప్పడానికి, కష్టసుఖాలను తెలపుకోడానికి ఆలోచనలను పంచుకోడానికి ఇందిరాగాంధీకి ఎవ్వరూ లేరు. పాత 'కాకస్' పోయింది; వృద్ధనాయకులు వెరమరుగైనారు. సంజయ్‌గాంధీ అనుచర వర్గం సంబంధాలు సంజయ్‌తోనే తప్ప, ఇందిరాగాంధీతో అంతగా లేవంటారు. ఈ పరిస్థితుల్లో ఆమె ఎవర్ని తన అంతరంగికురాలుగా తీసుకుంటుంది? ఈ పరిస్థితివల్ల రాగల పరిణామాలేమిటి?

యూత్‌కాంగ్రెసీయులు సంజయ్ మరణంతో అనాథలైనట్లు భావించడం జరుగుతున్నది. సంజయ్ అండతో పదవులకు, ప్రాముఖ్యతకు వచ్చిన వారేకాని, వీరిలో అత్యధిక సంఖ్యాకులు పూరుపేరు లేనివారు. ప్రజల్లోకాని, పార్టీలోకాని పలుకు

— కొరవ 8 వ పేజీలో



పొదలకూరు గ్రామపంచాయతి

టెండరు నోటీసు

Roc. No. 8/80 Dated 27-6-80

నెల్లూరుజిల్లా, పొదలకూరు గ్రామపంచాయతీకి ఈ దిగువ తెలియపరచిన సామానులు సప్లయిచేయుటకు తే 25—7—1980 దిన సాయంత్రం 4 గంటలవరకు సీల్డు టెండర్లు తీసికొనబడును. అదేరోజు సాయంత్రం 4-30 గంటలకు సీల్డు టెండర్లు తెరువబడును. ధరావత్తు చెల్లించిన రశీదును టెండరు వెంట జతపరచి పంపుకొనవలయును. ధరావత్తు చెల్లించని టెండర్లు అనుమతించబడవు. మిగతావివరములు ఆఫీసు పనిచేయువేళలందు తెల్సుకొనవచ్చును.

వ. నెం.	వివరములు	ధరావత్తు
1)	40 వాట్లు 4" (నాలుగు అడుగుల) ట్యూబులైట్లు పూర్తిసెట్లు (ఫిక్సరుపైపు మరియు క్లాంపుల పైపుతోసహా) నెల్లూరు జిల్లా ఫిలిప్స్, క్రాంప్టన్, బెంగాల్ మరియు మైసూరు ల్యాంపు కంపెని అథరైజ్డు డీలర్లనుండి కోరబడుచున్నవి.	రు 100
2)	1980-81 సంవత్సరమునకు కావలసిన 40 వాట్లు మరబల్బులు, 40 వాట్లు నాలుగు అడుగుల ట్యూబులైట్లు సప్లయి చేయుటకొరకు పై కంపెనీ డీలర్లనుండి.	రు 50
3)	పి. డబ్ల్యు. యస్. స్కీము 5 హెచ్. పి. మోటారుకు స్టార్టరు సప్లయిచేయుట.	రు 10
4)	ఆఫీసుకు స్టేషనరీ సప్లయిచేయుట (1980-81)	రు 25

టి. జాకబ్

కార్యనిర్వాహక అధికారి, పొదలకూరు గ్రామపంచాయతి

ఎందుకీ స్కూళ్ళు?

విద్యాసంవత్సరం ప్రారంభమైనదంటే తల్లిదండ్రులకు పెద్దసమస్య. తమపిల్లలను ఎక్కడ చేర్పించాలనే అయోమయస్థితిలో వారు పడిపోవలసి వస్తుంది. ప్రాథమిక పాఠశాలల మొదలు కాలేజీలవరకు ఇదేసమస్య. ఇందులో కూడా రెండు సమస్యలున్నాయి. రద్దీ, స్థాయి.

కాలేజీలు, హైస్కూళ్ళ విషయం మేము ఇక్కడ ప్రస్తావించదలచడం లేదు. ప్రాథమిక పాఠశాలల విషయమే ఇక్కడ ప్రస్తావించదలచాము. వీటిలో రోజురోజుకు పతనమైపోతున్న స్థాయిచూస్తే విచారం కలగుతున్నది. ఈ స్కూళ్ళెందుకు, మూసివేయకూడదా అనిపిస్తుంది. ప్రాథమిక పాఠశాలల్లో చదువులు శిక్షణలు అంత అధ్వాన్నంగా, అంత దిగజారుడుగా, అంతపతనంగా వున్నాయి.

ప్రాథమిక పాఠశాలల సంఖ్య పెరుగుతున్నది; ఊరికొక పాఠశాల వస్తున్నది; టవునులో వీధి వీధిలో గొంది గొందిలో పాఠశాలలు వెలుస్తున్నాయి. సంఖ్యాత్మకంగావున్న పెరుగుదల గుణాత్మకంగా వుండడంలేదు. అందువల్లనే ప్రయివేటు పాఠశాలలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. ఇవి గ్రామాలలోకంటే, టవున్లలో ఎక్కువ. అంటే సమితులు, పరిషత్తుల, మునిసిపల్ స్కూళ్ళకంటే, ఈ ప్రయివేటు పాఠశాలలు చదువులో శిక్షణలో బాగుండడమే వీటిపెరుగుదలకు కారణమన్నమాట. చదువుల్లోకూడా తెలుగుకంటే, ఇంగ్లీషుమీద మోజుపెరిగింది; అదొక వేలంవెర్రిఅయింది. ఖర్చును లెక్క చేయడంలేదు; ఇంగ్లీషు బడుల్లో తమ పిల్లలను చేర్చడానికి పల్లెటూరిజనం పట్టణాలకు ఎగబ్రాకుతున్నారు. నివాసముంచి పిల్లలను చదివించుకుంటున్నారు. కాబట్టే టవున్లలో ప్రభుత్వ గుర్తింపువున్నా, లేకున్నా, ఇంగ్లీషుమీడియం స్కూళ్లసంఖ్యేకాదు, అందులో రద్దీకూడా విపరీతమై పోతున్నది. వెయ్యిమంది పిల్లలున్నస్కూళ్లు కూడా వున్నాయంటే, ప్రయివేటు స్కూళ్ళు ఎంతగా పురోగమిస్తున్నాయో, ప్రజాదరణపొందుతున్నాయో విదితమవుతుంది.

పబ్లిక్ పాఠశాలల్లో ఇంగ్లీషుకు ప్రాధాన్యతలేదు; ఐదోక్లాసువరకు చదివితే అక్షరాలు రావడంకష్టం. ప్రజలకు ఇంగ్లీషుమీద మోజు ఎక్కువ. సంపన్నులేకాదు, కాస్తశక్తిగలిగిన సామాన్యులుకూడా తమపిల్లలను ఇంగ్లీషు బడులకు పంపాలని వుబలాటపడుతున్నారు; పంపుతున్నారు. ఇంగ్లీషు స్కూళ్ళపట్ల నేడున్న వ్యామోహం ఇట్లానే కొనసాగితే, కొంతకాలానికి పబ్లిక్ స్కూళ్ళు మూలబడడం, ప్రయివేటుస్కూళ్ళు పైకిరావడం తప్పకపోవచ్చుననిపిస్తున్నది. ప్రాథమిక విద్యాదశలో ఇటువంటి పరిణామం ప్రభుత్వానికి సమ్మతమా? కానప్పుడు ఈ పరిస్థితిని చూస్తూ వూరకోవడమేమిటి? పేదవారు ప్రభుత్వ పాఠశాలలో చదువు సంధ్యలు లేక వెనుకబడిపోవడం; శక్తిగలిగినవారు ప్రయివేటు పాఠశాలల్లో ఇంగ్లీషు చదివి పైకిపోవడం సాంఘిక న్యాయం అవుతుందా? ఇంగ్లీషుకు ప్రాధాన్యత ఇవ్వకూడదనుకుంటే ఇంగ్లీషు మీడియం స్కూళ్ళు రామరతంపరగా అవతరించడాన్ని అనుమతించకూడదు. లేదా ప్రజలకు ఇంగ్లీషుపట్ల మోజు పోకపోగా, రోజురోజుకు ఎక్కువవుతున్నది కాబట్టి, ప్రభుత్వ ఆధ్వర్యాన వున్న పాఠశాలల్లోకూడా దానికి తగినంత ప్రాధాన్యత ఇవ్వాలి. అటుఇటు కాకుండా కొందరికి మంచి చదువు శిక్షణ, కొందరికి అవి లేకపోవడమనేది అన్యాయమే అవుతుంది

తెలుగే చాలుననుకొందాం; వున్న పాఠశాలలైనాసరైన స్థితిలో వున్నాయా? ఇంగ్లీషును వదిలేసినా, తెలుగులో సైతం ప్రభుత్వపాఠశాలలో ఐదవ క్లాసుచదివే పిల్లలకు, ప్రయివేటు స్కూళ్ళలో యు కె జి. పిల్లలస్థాయి కూడాలేదు. ప్రభుత్వ పాఠశాలలు ఇచ్చే సర్టిఫికేట్లు, ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రయివేటు స్కూళ్ళలో చెల్లుబడికావడంలేదు; వాటికివిలువేఉండడం లేదు. ఇది ప్రభుత్వ పాఠశాలలకు, మన విద్యాశాఖకు అప్రతిష్ఠకాదా? అవమానంకాదా?

వసతులలో ప్రభుత్వ పాఠశాలలకంటే ప్రయివేటుస్కూళ్ళు అంత మంచిస్థితిలోలేవు. అద్దెకొంపలు, ఇరుకుగదులు, గాలికిఎగిరిపోయే పూరిపాకలు. ఇతర సౌకర్యాలు పరికరాలు కూడా అంతంతమాత్రమే ఐనా చదువులో అవి అధిక్యతలో వున్నాయంటే, నిర్వాహకుల, అధ్యాపకుల శ్రద్ధాసక్తులే కారణమనుకోవాలి. అవి లోపించినందువల్లనే ప్రభుత్వ పాఠశాలల్లో చదువు హీనంగా వున్నదనుకోవాలి.

నెల్లూరుజిల్లా విషయం తీసుకోండి. అన్నిరకాల ప్రాథమిక పాఠశాలలు 2400 వున్నాయి; ఇందులో సగానికి పైగా ఏకోపాధ్యాయ పాఠశాలలుంటాయి. వీటిలో 2 లక్షల 65 వేల మంది పిల్లలు చదువుతున్నారు; ఈ పాఠశాలల్లో వున్న ఉపాధ్యాయుల సంఖ్య సుమారు ఐదువేలు. ఇన్ని లక్షలమంది చదువుకు పునాది అవదగిన స్కూళ్ళ పరిస్థితి బాగలేదు. ఇంటివసతిలేదు; బ్లాక్‌బోర్డువంటి కనీస వసతులులేవు; పిల్లల సంఖ్యకు తగినంతమంది ఉపాధ్యాయులు లేరు; వున్నా శ్రద్ధగా చదువుచెప్పేవారిసంఖ్య తక్కువ. ఇందులోకూడా, అధిక సంఖ్యలో వున్న ఏకోపాధ్యాయ పాఠశాలల పరిస్థితి మరీ అధ్వాన్నం. ఒక్క

జమీన్‌రైతు

టీచరు, ఐదారు తరగతులు, యాభై అరవైమంది పిల్లలు. చదువు చెప్పడం సంగతిదేవుడెరుగు, ఇంతమంది పిల్లలను అదుపులోపెట్టడం ఒకక్క టీచరుకు సాధ్యమవుతుందా? పైగా ఈస్కూళ్ళు దారి దొంకలేనివూళ్ళలో వుంటాయి; తీసినా తీయకపోయినా చూచేవారుండరు, అడిగేవాడుండడు. ప్రయివేటు స్కూళ్ళలో చదువురావడం, ఇక్కడ మొద్దుబాళ్ళుకావడం దీనివల్లనే.

ప్రభుత్వం ప్రాథమిక విద్యపట్ల ప్రత్యేక శ్రద్ధవహించి, చర్యలు తీసుకుంటేతప్ప ఇప్పటిస్థితిలో ఇప్పటి రూపంలో ఈస్కూళ్ళు దండగ. ★

ప్రభుత్వానికి, ప్రయివేటు వ్యాపారికి మధ్య తేడా ఏమిటి?

రసాయనిక ఎరువుల ధరలు పెంచింది ప్రభుత్వం. పెంపకం అంతా ఇంతా కాదు; యాభై కిలోల బస్తాకు ముప్పయ్ రూపాయలు; గుండెదిగిలే పెంపకం!

విధిలేక పెంచవలసి వచ్చింది అనుకొని పెంపకానికి సమాధాన పడతాము. కాని పాతస్టాకుకు కూడా కొత్తరేట్లు అనడం అన్యాయం, అక్రమం. ఈ పెంపకంవల్ల ఎరువుల వ్యాపారస్తులు రెప్పపాటులో సునాయాసంగా వేలు లక్షలు ఆర్జించారు. ఇదేనా ప్రభుత్వమనేది చేయవలసినపని? ధరలు పెంచదలచుకున్నపుడు, పాతస్టాకు లెక్కలు తీయించి, ఆతర్వాత పెంపకాన్ని ప్రకటించి, పాతస్టాకును పాత ధరలకే అమ్మించగలిగితే అది ప్రభుత్వమవుతుంది, అది పరిపాలనవుతుంది కాని ఇదేమిటి? కాకులనుకొట్టి గ్రద్దలకువేసినట్లు, రైతుల నెత్తిన బండవేసి, వ్యాపారులకు దోచిపెట్టడం ప్రజాప్రభుత్వం చేయదగినపనేనా?

ఇంతకంటే అన్యాయం ప్రభుత్వం

జనవాణి

కూడా ఒక వ్యాపారిగా వ్యవహరించడం! వ్యవసాయశాఖ వద్దవున్న ఎరువుల పాత స్టాకును కూడా కొత్తధరలకే అమ్మమని ఉత్తరువట. ఇక దురాశాపరుడైన వ్యాపారికి, ప్రజాశ్రేయాన్ని కాంక్షించే ప్రభుత్వానికి తేడా ఏమిటి? సిగ్గుపడాల్సిన విషయం కాదా ఇది?

ఎరువుల ధరలను దారాళంగా పెంచిన ప్రభుత్వం, ధాన్యంధరల వద్దకు వచ్చే సరకు వెనకాడుతుంది. క్వింటాల్‌కు ఐదు రూపాయలు (అంటే క్వింటాల్ రూ 100 అన్నమాట) పెంచమని కమీషన్ సిఫారసు చేసిందట; ప్రభుత్వం పరిశీలిస్తున్నదట! మొత్తానికి రైతు పరిస్థితి, గదిలో దిగించి కొట్టిన పిల్లి చందమవుతున్నది.

కృష్ణనగర్ -ఒకరైతు

హేతువాదు లేమంటారు?

సంజయ్ గాంధీకి 1980 సంవత్సరం చాలా ప్రమాదకరమైనదని, ఆయన ఈ ఏడాది ఎంతో జాగురూకతతో వ్యవహరించవలసి వుంటుందని జ్యోతిష్కులు సలహాలు ఇచ్చారట. హేతువాదదృష్టికి అసమంజసంగా తోచే విషయం ఇది. "ఇలస్ట్రేటెడ్ వీక్లీ" 1979 డిసెంబరు సంచికలో ఆయన గురించి రాసినమాటలు వినండి: "Sanjay finds Dec. 1979, Feb-March 1980, June and September 1980 tough and rough. He is in danger of being involved in an accident"

ఇవీ ఆ సంచికలో బేజన్‌దరువాలా వ్రాసినమాటలు. ఆయనన్నట్లే ఈ ఏడాది జూన్‌నెల సంజయ్‌గాంధీకి మృత్యుదేవత అయింది. దీనికి హేతువాదులేమంటారో?

అన్నపాలెం -బి. కె. మూర్తి

ఆస్పత్రి బస్సు

తిరుపతి లయన్స్‌క్లబ్బువారు ఒక ఉచిత బస్సును నడుపుతున్నారు. అన్ని ఆస్పత్రులకు వెళ్ళే రోగులకు, వారికి సంబంధించిన వారికి ప్రత్యేకంగా కేటాయించిన బస్సు ఇది. అయితే ఇతరులు

—కొరవ 12వ పేజీలో

ప్రార్థనతో వాన

నెల్లూరులో వాన కురవకపోవడంవల్ల రైతులనుబాధిస్తున్న యిక్కట్లను నాలుగు మాటలలో (జూన్ 27) చక్కగా వివరించారు. వానరాకపోవడం రైతులకు యిబ్బందే. అయితే వానవచ్చేదెట్లా? ఇట్లాంటి ప్రకృతిసిద్ధమైన కార్యక్రమాలలో ప్రార్థనకు ప్రముఖస్థానం వుందని అనుభవపూర్వకంగా నాకు తెలిసిన విషయం.

1969-70 ప్రాంతాలలో దక్షిణ ఆర్కాట్ జిల్లాలో ఈదినాల్లోకొన్నిరోజులు వర్షాలుపడక నానాయిక్కట్లకు లోనుకావ

మేము-మీరు

లసివచ్చిందట. తర్వాత 'తిరుక్కురళ్' లోని 'వానశిరప్పు' అనే పద్యాన్ని చిత్తశుద్ధితో ప్రార్థనచేయగా వానలు పడినాయట

1972 ప్రాంతాలలో కావలి తాలూకా లక్ష్మిపాలెంలోకూడా యిదే అనావృష్టి పరిస్థితి ఏర్పడింది. త్రాగేనీళ్లులేక ప్రజలు నానాబాధలు పడ్డారు. అప్పుడు నేను ఆ గ్రామంలో మిషనరీలతో కలిసిపనిచేస్తుండి

—కొరవ 12 వ పేజీలో

To get M. Ed Degree in 12 months through Correspondence Course, ANNAMALAI UNIVERSITY

Approach the Principal in person

Sri Rama

B.Ed. M.Ed. Coaching Institute

TRUNK ROAD, NELLORE

Payment of fee etc., only after admission by the University. Expenses do not exceed those for B. Ed.,

HURRY UP!!

N. B: All B.Ed's are eligible irrespective of their service as Teachers or their basic degree

PRINCIPAL

ఎస్. బి. కె. ఆర్.

సైన్సు అండ్ ఆర్ట్సు కాలేజి

విద్యానగర్ (వాకాడు) నెల్లూరు జిల్లా

★

పై కళాశాల 7—7—80 తేది నుండి పునః ప్రారంభింపబడును. ఇంటర్మీడియట్, బి.ఎ., బి.యస్సి., బి.కాం., డిగ్రీ కోర్సులలో వివిధ కాంబినేషన్లలో బోధన కలదు. జూనియర్ ఇంటర్మీడియట్: మొదటి సంవత్సరం బి.ఎ., బి.యస్సి., బి.కాం., డిగ్రీకోర్సులలో చేరగోరు విద్యార్థినీ-విద్యార్థులు, యస్. యస్. సి. మరియు ఇంటర్మీడియట్ ఫలితాలు ప్రకటించిన 3 వారముల లోపల కళాశాల ప్రిన్సిపాల్ వారికి అప్లికేషన్లు నమోదు చేయవలెను.

జూనియర్ ఇంటర్ (సైన్స్) లో

ఇంగ్లీషు మీడియమ్ తరగతులు ప్రారంభమగును.

అప్లికేషను మరియు ప్రాస్పెక్టస్ కొరకు రూ 5-00 లు మనియార్డరు ద్వారాగాని లేదా స్వయంగా చెల్లించిగాని, "ప్రిన్సిపాల్ యస్. బి. కె. ఆర్. కళాశాల, విద్యానగర్, నెల్లూరు జిల్లా" వారి నుండి పొందవచ్చును. పోస్టుద్వార అప్లికేషన్లు తెప్పించుకొనగోరువారు 0.80 పై|| స్టాంపు అంటించిన స్వంతచిరునామాగల కవరును (9×24 సెం.మీ.) పంపించవలయును.

బాల బాలికలకు ప్రత్యేక హాస్టలు వసతులు కలవు.

యస్. పద్మనాభ రెడ్డి,

కరెస్పాండెంటు,

విద్యానగర్ 17-6-1980

పేదవాడికి అందుబాటులో లేని పప్పుధాన్యాలు

కేంద్ర వ్యవసాయశాఖ పప్పుధాన్యాల అధికోత్పత్తిపై విపులమైన పన్నాగం వేస్తున్నారు.

నాలుగు రకాలు

ఈ పప్పుధాన్యాలలో సెనగలు, పెసలు మినుములు, కందులు ముఖ్యమైనవి. 1982-83 నాటికి వీటి ఉత్పత్తిని 1979-80 సంవత్సరపు ఉత్పత్తిఅయిన 135 లక్షల టన్నులనుండి 155 లక్షల టన్నులకు పెంచవలెనని నిర్ణయించారు.

1985 నాటికి మనకు 245 లక్షల టన్నుల పప్పుధాన్యాలు అవసరమవుతాయని అంచనా. ఈ శతాబ్దాంతానికి ప్రజల అవసరాలకు 264 లక్షల టన్నుల పప్పుధాన్యాల ఉత్పత్తి చేయవలసివుంటుందని కూడా వ్యవసాయంపై నేషనల్ కమిషన్ వారు అంచనావేశారు.

పద్ధతులు

1) తక్కువ వ్యవధిలో కోతకువచ్చే కంది, పెసర రకాలను అదనపు భూమిని సేద్యము క్రిందకి తీసుకునివచ్చుట ద్వారా పండించుట.

2) ప్యాకేజి పథకాలను అవలంబించి అధికోత్పత్తిని సాధించుట.

3) ఈ పప్పుదినుసులను పండించిన రైతులకు లాభదాయకమైన ధరలను నిర్ణయించుట.

ప్రస్తుతం మనదేశంలో పప్పుధాన్యాలు తగినంతగా పండించకపోవుటవల్ల వీటిధర



నానాటికీ పెరిగిపోతూ వుండడంవల్ల సామాన్యమానవులకు అందుబాటులో లేకుండా పోతున్నాయి. దీనికితోడు నానాటికీ పెరిగిపోతూన్న జనాభా సమస్యవల్లకూడా ఇంతమందికీ మాంసకృత్తులను అధికంగా సమకూర్చే పప్పుధాన్యాలు అందుబాటులో వుండడంలేదు.

1955 లో ఒక్కొక్కరికి సాలుసరి 71 గ్రాముల పప్పుధాన్యాలు లభించగా, 1978 నాటికి అవి 44 గ్రాములకు తగ్గిపోయాయి.

పప్పుధాన్యాల ద్వారానే మనకు ఎక్కువ శాతం ప్రోటీనులు లభిస్తున్నాయి.

తృణధాన్యాలలో 8 నుండి 12 శాతం ప్రోటీనులు లభించగా, పప్పుధాన్యాల ద్వారా 20 నుండి 25 శాతం ప్రోటీనులు లభిస్తున్నాయి. దీనినిబట్టి పప్పుధాన్యాల ప్రాముఖ్యత స్పష్టంగా తెలుస్తుంది. అంతే కాక, తృణధాన్యాలలో లభించని లైసిన్ పప్పుధాన్యాలలో ఎక్కువగా లభిస్తుంది.

పప్పుధాన్యాల ద్వారానే ప్రోటీనులు సమకూర్చుకునే పేదప్రజలు వీటి ధరలను చూసి బిత్తరపోతున్నారు. వాటిదరికి వెళ్ళడానికి కూడా వీరికి శక్యం కావడంలేదు. విదేశాలనుండి దిగుమతి చేసుకుందామను కొన్నా పప్పుధాన్యాలను పండించే దేశాలు చాలా తక్కువగావున్నాయి. ఒక్క మన దేశంలోనే తృణధాన్యాలు ఎక్కువగా పండింపబడుతూన్నాయి.

అందుచేతనే ఎక్కువ విస్తీర్ణంలో మన పప్పుదినుసులను పండించుకోవడం ఒక్కటే తగిన మార్గం.

అందుచేతనే అదనంగా 170 లక్షల

—కొరవ 11 వ పేజీలో



గ్రంథ సమీక్ష

సూక్తిముక్తావళి

[వ్యాఖ్యాత. సాహిత్యాచార్య శ్రీ కె.వి. నాగేశ్వరరావు. లతా ఎంటర్‌ప్రైజెస్ మెయిన్‌రోడ్, రాజమండ్రి-1 క్రౌను సైజులో 64 పుటల పుస్తకం వెల: మీ అభిమానం]

సాహిత్యాచార్య కె.వి. నాగేశ్వరరావు గారు పంచతంత్రం నుండి ప్రసిద్ధాలైన 175 శ్లోకాలను సంగ్రహించి సంక్షిప్తంగా సరళంగా వ్యాఖ్యానించి సూక్తిముక్తావళి పేరుతో గ్రంథరూపంలో వెలయించారు.

'ధార్యా రూపవతీ శత్రుః'
'వస్త్రే స్వాతంత్ర్యమర్హతి'
'నహికస్తూరి కామోదః శపథేన నివార్యతే'_

నిత్యవ్యవహారంలో వినవచ్చు ఇట్టి సూక్తులన్నియు పంచతంత్రంలోనివే.

సంఘజీవనంలో సుమతీశతకానికి వున్న ప్రచారం మరే తెలుగు గ్రంథానికి లేదు. ఆ శతక పద్యంగాని, పాదంగాని నోటికిరాని తెలుగువాడు వుండడుగదా!

తత్రమిత్ర నవస్తవ్యం
యత్రనాస్తి చతుష్టయం
ఋణదాతాచ వైద్యశ్చ
శ్రోత్రియః సజలానదీ
(పుట 20, శ్లో 58)

పై పంచతంత్ర శ్లోకమే_

అప్పిచ్చువాడు వైద్యుడు
నెప్పుడు నెడతెగక పారుచేయును
ద్విజుడుం
జొప్పడిన యూరనుండుము
చొప్పడ కున్నట్టియూరు చొరకుము
సుమతీ!

అనే పద్యానికి మూలమైన దన్నప్పుడు పంచతంత్ర వ్యాప్తి-ప్రశస్తి ప్రత్యేకించి ప్రశంసింప నక్కరలేదు.

మృగతృష్ణోపమం వీక్ష్య
సంసారం క్షణభంగురం
సుజనైః సంగతం కుర్యాత్
ధర్మాయచ సుఖాయచ

ఎండమావుల వంటి ఈ సంసారమును క్షణికమని తలంచి ధర్మమును సుఖమును ఆశించి మంచివారితో స్నేహం చేయవలెను.-ప్రతి శ్లోక తాత్పర్యమిక్కట సులభగ్రాహ్యమైన శైలిలో కొనసాగినది. ఇది పిల్లలకు పెద్దలకు మిక్కిలి ఉపకరింపగల పుస్తకమనుటలో ఎట్టి సందియము లేదు.

_మూదివర్తి కొండమాచార్యులు

★

పెండ్లిండ్లు

అల్లాడి వివాహం

వృత్తిరీత్యానేగాక, గుణరీత్యాకూడా నెల్లూరీయులకు గౌరవపాత్రుడైన స్వర్గీయ డాక్టర్ అల్లాడి మహాదేవయ్య - దేవాతీవి శ్రీమతి అన్నపూర్ణమ్మ తనయుడు; అంతే ఆచార్య మామిడిపూడి వెంకటరంగయ్యగారి దౌహిత్రుడు, ఇంగ్లండులో డాక్టరుగావున్న వెంకటరమణకు; కరైకుడిలో డాక్టరుగావున్న నెల్లూరీయుడు శ్రీ కె. రాఘవన్ కుమార్తె నందినికి గత 8 తేది కరైకుడిలో కళ్యాణం జరిగింది.

జి. వి. రమణయ్య

జగమెరిగిన పాత్రికేయుడు, 'ఆంధ్రజ్యోతి' జిల్లావిలేఖరి స్నేహసాహస్రశీలి, మర్యాద మన్ననలకు మారుపేరైన శ్రీ జి.వి. రమణయ్య కుమారుడు గుణశేఖరరావుకు శ్రీ వి. మధుసూదనరావు చెల్లెలు లక్ష్మీకాంతమ్మకు గత 21 తేది నెల్లూరు శ్రీ వెంకటేశ్వర కళ్యాణమండపంలో వివాహంజరిగింది. రమణయ్యకు ఎంత స్నేహకోటివున్నారో, ఆయన ఎంత మంచిని సంపాదించుకున్నారో, ఆహూతులతో కిటకిటలాడిన ఆపెండ్లే నిదర్శనంగా వుండినది.

సుబ్రహ్మణ్యాచారి

హిందీ పండితుడు, అధరు నియమాన్ని వీడనిదైవభక్తుడు శ్రీ పుత్తేటిసుబ్రహ్మణ్యాచార్యులు కుమారుడు వివేకానంద; గౌరవరం, శ్రీ బోళ్లామూరు కనకరత్నాచార్యులు సోదరి ఇందిర వివాహం గత 4 తేది నెల్లూరు క్లాత్‌మర్చెంట్స్ అసోసియేషన్ భవనంలో జరిగింది.

గుండాల పెండ్లి

మాజీ మునిసిపల్ కౌన్సిలర్, దాదాపు వెయ్యిమంది పిల్లలుగలపాఠశాలను కొరతలేకుండా నిర్వహిస్తున్న సేవాసక్తుడు, బంగారు-వెండినగల వ్యాపారి, మిత్రుడు శ్రీ గుండాల వెంకటసుబ్బారెడ్డి కుమారుడు సురేష్‌కు; బ్రాహ్మణక్రాక, శ్రీ పాంచేరు వెంకారెడ్డి కుమార్తె సుప్రభకు 22 తేది టవున్‌హాలులో వివాహం జరిగింది.

రాజులు, జమీందార్లు మామూలు పాలైపోయారుకాని; మనం మాత్రం వారి వేషభాషలు వీడడంలేదు. కాకుంటే అంతపెద్ద రాజసపు తలపాగ ఎందుకండీ?

లక్ష్మయ్యనాయుడు

సిద్ధవకొండూరువాసి, నడతలో నాణ్యతలో, మాటలో మర్యాదలో ఎన్నదగిన మిత్రుడు, న్యాయవాది శ్రీ జి. వెంకయ్యనాయుడు తమ్ముడు శ్రీ లక్ష్మయ్యనాయుడు కుమారుడు చంద్రశేఖర్‌కు; తూర్పు కంభంపాడు శ్రీ అన్నలూరి చెన్నయ్యనాయుడు కుమార్తె పద్మావతికి 27 తేది తూర్పుకంభంపాడులో వధువు స్వగృహమున వివాహం జరిగింది.

కలెక్టరు సి. సి.

భిన్నమనస్తత్వాలు, భిన్న స్వభావాలు, భిన్న మార్గావలంబులైన కలెక్టర్లతో సమర్ధవంతంగా సర్దుబాటై, వారు మారిపోతున్నా తానుమాత్రం కొనసాగుతున్న క్యాంపుక్లర్కు శ్రీ ముత్తరాజు సుధాకరరావు చెల్లెలు జానకి బి. యస్‌సి. స్వర్గీయ త్యాగరాజ వేణుగోపాలరావు కుమారుడు శ్రీహరికి బి. యస్‌సి, బి.యల్. 22 తేది నెల్లూరులో వివాహం జరిగింది.

బెంగుళూరు పెండ్లి

కొడూరుపాడు, శ్రీ వేలూరు సుబ్బారెడ్డి తనయ లీలకు; బెంగుళూరు కంట్రాక్టరు శ్రీ ఎల్. కృష్ణప్పరెడ్డి కుమారుడు, ఇంజనీరింగు పట్టభద్రుడు రమేష్‌కు బి.ఇ. 19 తేది బెంగుళూరులో వివాహంజరిగింది.

స్టేట్ బ్యాంకి

కలికేరు స్టేట్‌బ్యాంకి బ్రాంచి మేనేజరు శ్రీ ఎస్. జి. రసూల్‌సాహెబు

—కొరవ 8 వ పేజీలో

ఆత్మకూరు కరణాలు జమాబంది బంద్ చేశారు!

ఆత్మకూరు తాలూకాఫీసులో 27 వదివ కరణాలందరూ జమాబంది బంద్ చేశారు. జమాబంది ఆఫీసరు స్వల్పవిషయాలకు కూడా కరణాలమీద జుల్మానాలు విధించడం పై అధికారులకు ఫిర్యాదులు చేయడం. పీటితో విసిగిపోయి కరణాలు ఈ బంద్ చేశారు. పది నిర్వహణలో బాధ్యతా యుతంగా వ్యవహరించే పాతక్కవల్లె కరణంమీద జుల్మానా వెయ్యడంతో కరణాలందరికీ ఒళ్ళు మండినట్లుంది. అందరూ దస్త్రాలు కట్టి, ఆర్.డి.ఓ. కు టెలిగ్రాం పంపి, కలెక్టరువద్దకు వెళ్ళారు చెప్పుకో దానికి.

గ్రామాధికారులకుకూడా ఆత్మగౌరవం వుంటుందన్న విషయం అధికారులు గుర్తించకపోతే ఈ బంద్‌లు తప్పవు.

గూడూరు హైస్కూలు గోడ-సాదా ఉపాధ్యాయుని దీక్ష

ఒక్కొక్కవూరికి, ఒక్కొక్క సంస్థకు కొన్నికొన్ని సమస్యలు రావడామురవి కాష్టసవుతుంటాయి. నిజానికి అవి తలకు మించినవి కాకపోయినా, ప్రాంతకూ తెగవు. అట్లాంటి తెగని తగని సమస్యల్లో గూడూరు బి.వ. హైస్కూలు ప్రహరీ ఒకటి.

గూడూరు బి. వ. హైస్కూలుకు అంతమంచి భవనాలు కట్టించిన పుణ్యా

జిల్లా వార్తలు

త్ములు ఎందువల్లనో ప్రహరీగోడమాత్రం కట్టకుండా వదిలేశారు. బహుశా గూడూరీయుల దీక్షాదక్షతలేపాటివో తెలుసుకోడానికట్లా వదిలేసివుంటారు!

గూడూరు సంపన్నులకు పుట్టినిల్లే అయినా, ఈగోడ గోడు ఆర్చేవారూ తీర్చేవారూ లేకపోయారు. అంతపెద్ద మైదానానికి చుట్టూ గోడ లేకపోవడంవల్ల అది పందులకు విహారస్థలమైంది, పశువులకు విశ్రాంతిస్థలమైంది, మలమూత్ర విసర్జనాదులకు అనువైన స్థలమైంది; మునిసిపల్ ఎరువులు, పెంటకుప్పలకు ఆలవాలమైంది; ఇంకా పూసలవాళ్ళు, పక్కిలంవాళ్ళు వగైరా సంచారజాతులకు తాత్కాలిక నివాసస్థలమైంది. కరకు శవవాహనులకు దింపుడుకళ్ళంగాకూడా ప్రయోగపడ్తూంది. హైస్కూలు దుస్థితికి అందరూ విచారించేవాళ్లేగానీ, ఆర్చేవాళ్లు తీర్చేవాళ్ళు లేకపోయారు.

ప్రహరీ కట్టించాలంటే లక్ష రూపాయలు కావాలట. గూడూరు 'మైకాంగులకు' లక్షరూపాయలొక లెక్కా-పక్కా! ఐతే అప్పనాల్ గోడకట్టిస్తే ఊరాపేరా! అందువల్ల కాలోలు ఐదేళ్ళక్రితం దీనికోసంగా ఏర్పడిన 'సంఘం'కూడా చేతులెత్తి వెల్లకిలా పేసింది.

గూడూరు పురప్రముఖులు చేయలేకపోయిన ఈ చిన్నపనిని, ఒక సాదాసీదా టీచరు సాధించగల్గాడంటే ఆశ్చర్యమే మరి! ఎం. శ్రీనివాసులురెడ్డి అనే సైన్సు

—కొరవ 10 వ పేజీలో



పరిపూర్ణ రూపాన్ని సంతరించుకున్న కలిచేడు స్టేట్ బ్యాంకి ప్రారంభోత్సవం జరుపుతున్న డెప్యూటీ వెల్ఫేర్ కమీషనర్ ఆర్. డి. మొహైల్. ఎడమవైపు బ్రాంచి మేనేజరు ఎస్. టి. రసూల్.

పదవ తరగతి పరీక్షలో రాష్ట్రంలో ఐదవ స్థానం

హైస్కూలుచదువుల్లో ఎస్. ఎస్. సి. విధానమంటూ ప్రవేశపెట్టిన తర్వాత, ఈ పదకొండేళ్ళలో, పదవ తరగతి పరీక్షల్లో, మన జిల్లాకుచెందిన విద్యార్థులెవరూ యింతదాకా రాష్ట్రస్థాయిలో స్థానంపొందినట్లు మాకు జ్ఞాపకంలేదు. ప్రథమ ద్వితీయస్థానాల మాట దేవుడెరుగుగానీ, కనీసం ఐదవ స్థానంకూడా రాలేదింతవరకు. ఈ సారి ముత్తుకూరు జి. వ. హైస్కూలు విద్యార్థి చిలకపాటి అశోక్‌కుమార్ రాష్ట్రంలో ఐదవస్థానాన్ని సాధించాడు. ఆఅబ్బాయికి 600 లకుగాను 538 మార్కులువచ్చాయి.



అశోక్‌కుమార్ ముత్తుకూరు జి.వ. హైస్కూలు హెడ్మాస్టరు శ్రీ సి. రామమూర్తి కుమారుడు. మంచి హుషారైనవాడు. 7 తరగతినుంచి అన్నిక్లాసులలో ప్రథముడుగా కృతార్థుడవుతూ, మెరిట్ స్కాలర్‌షిప్పు పొందాడు. ఈ సంవత్సరం సైన్సు ఫేర్‌లో బంగారుపతకంకూడా గెల్చుకున్నాడు. స్కూలు డిబేట్లు వగైరా అన్నింటిలోనూ అశోక్‌కుమార్‌దే ప్రథమస్థానం. 1977 లో ఈఅబ్బాయి కొడిగినహళ్ళి రెసిడెన్షియల్‌స్కూలుకు ఎన్నికయ్యాడట. అయితే అప్పట్లో పిల్లవాడు మరీ బలహీనంగా వుండడంవల్ల పంపలేదట. చదువుసంధ్యలమీద శ్రద్ధాసక్తులుండి, బుద్ధిగా చదువుకునే విద్యార్థులకు కొడిగినహళ్ళి అయినా జి. వ. హైస్కూలైనా ఒకటేనని ఈ పిల్లవాడు నిరూపించాడు. మట్టిలోవున్నా మాణిక్యం విలువ తరుగుతుందా!

అశోక్‌కుమార్ ఈ చిన్నపరీక్షలోనేకాక, యింకా యింకా ఉన్నత పరీక్షల్లోకూడా ఉత్తమస్థాయిలో కృతార్థుడుకావాలని ఆకాంక్షిస్తున్నాము, అభినందిస్తున్నాము. ★

మునిసిపల్ హైస్కూళ్లు మూల్గుతున్నాయి-ప్రైవేట్ హైస్కూళ్లు పిటపిటలాడ్తున్నాయి!

స్కూళ్ళు తెరిచారు. సింహపురి సీమలో స్కూళ్ళు తెరవడమంటే సీట్ల ఇక్కట్ల భారానికి శ్రీకారం దిద్దడమే కదా! ఇదివరకటి రోజుల్లో అయితే ఈ సీటువేట కాలేజీలవరకే పరిమితమైవుండేది. ఇప్పుడది ఒకటో తరగతినుంచే మొదలవుతున్నది. ఐదేండ్ల పిల్లవాణ్ని బడిలో వేయాలంటే, ఎన్నెన్నిబాధలు, ఎంతెంత తిప్పట పడాల్నో ఏ పిల్లలుగల తండ్రిని అడిగినా చెప్తాడు. ముందుగాస్కూలు అడ్రసు కనుక్కోవాలి; తర్వాత 'స్కూలు గలవారిని' దర్శించుకోవాలి. చీట్లు, గీట్లు, కొండొకచో పేచీల్లు మోయాలి, దక్షిణలు లేకపోయినా, ప్రదక్షిణలు చేయాలి. ఇన్ని చేస్తే, ఇన్ని తిరుగుళ్ళు తిరిగితేనే ఒకటో తరగతిలో సీటు. అది చాలకపోతుంటే మునిసిపాలిటీ వీధిబడిలో చేటు.

ఇంగ్లీషు మీడియం పాఠశాలలలో ఎన్నెన్ని తిప్పలు పడాల్నో, పదు

సింహపురి సమస్యలు

తున్నారో రెండువారాల క్రింద చదివారు. ఈవారం హైస్కూళ్ళలో సీట్ల పాట్లు వినండి.

నెల్లూరు పట్టణంలో హైస్కూళ్ళ సీట్లకు పెద్ద ఇబ్బంది వుండకూడదు. టౌన్‌లో మొత్తం 17 హైస్కూళ్ళు వున్నాయి. వీటిలో ఐదు బాలికలకు ప్రత్యేకం. అయితే ఈ పాఠశాలలన్నింటిలో సీట్ల బెడదలేదు. కొన్ని స్కూళ్ళు అనావృష్టితో సతమతమవుతున్నాయికూడా! మరీ మునిసిపల్ హైస్కూళ్ళలో వచ్చిన వారందరికీ వేదన కుండా సీటు ఇవ్వగలుగుతున్నారు. సీటైతే ఇవ్వగలుగుతున్నారు- నిజమే. కానీ సీటిచ్చిన విద్యార్థి కూర్చోడానికి బెంచీలు గించీలు మాత్రం లేవు. ఆర్.ఎస్.ఆర్. విషయమే చూడండి, సగం క్లాసురూములలో సరేసరి బెంచి, కుర్చీ, టేబులు ఆఫీసూ! పిల్లలంతా క్రిందకూర్చుని గురుకులాశ్రమంలో మాదిరి పాఠాలు చదివేస్తున్నారు. బెంచీలు కుర్చీలమాటే ఇట్లావుంటే ఇక లైబ్రరీలు, లాబరేటరీలవంటి గొంతెమ్మ కోర్కెలు ఎట్లా కోరగలం! ఈ అసౌకర్యాలవల్లనే మునిసిపల్ హైస్కూళ్ళు మూల్గుతున్నాయి.

ఉండే రద్దీ అంతా మిషన్ హైస్కూళ్లు, ప్రైవేటు పాఠశాలలలోనే. ఎనిమిదవ తరగతికి ఈ రద్దీ మరీ జాస్తి. వి. ఆర్. హైస్కూలులో ఇరవై సెక్షన్లున్నాయి; పన్నెండు వందలమంది విద్యార్థులున్నారు. చేర్చుకుంటే ఇంకొక రెండు మూడు

—కొరవ 12 వ పేజీలో

IF YOU WANT TO BUY CROWN-TV

With Reliable & Prompt Service

STEREO SOUNDS

Contact:
P. ANJANEYULU
Near Radha Theatre
NELLORE 524001
Phone: 2428

BOOK YOUR CROWN - TV TO-DAY ITSELF

ది కోవూరు కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్

నెల్లూరు

చెరకుపైరు పెంచు రైతులకు

విజ్ఞప్తి

జూలై, ఆగస్టు 1980 మాసములలో ఫ్యాక్టరీ ఏరియాలో కోవూరు, నెల్లూరు తాలూకాలలో విత్తనం చెరకు ఉత్పత్తిదారులకు కోవూరు కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ మేనేజిమెంటువారు చేయు సహాయము.

1) విత్తనముకొరకు జూలై, ఆగస్టు 1980 మాసములలో చెరకునాటు రైతులకు ఎకరము 1-కి రూ. 375 లు రసాయనిక ఎరువులు, విత్తనం, ఎరువుల రూపములలో సబ్సిడీగా యిచ్చుటకు నిర్ణయించడమైనది.

2) ప్రభుత్వమువారు నిర్ణయించిన ధరమేరకు అదనముగా టన్ను ఒకటింటికి రూ 20 లు చెరకు విత్తనముకు యిచ్చుటకు నిర్ణయించడమైనది.

3) జూలై, ఆగస్టు 1980 మాసములలో విత్తనం కొరకు నాటిన చెరకును ఫ్యాక్టరీవారు 1981 ఏప్రెల్ ఆఖరులోగా తప్పక విత్తనముక్రింద వాడగలరు. అట్లు తీసుకొననియెడల మొత్తం చెరకుయొక్క విలువ అగ్రిమెంటు ప్రకారము రైతులకు కట్టియిచ్చునట్లు మేనేజిమెంటువారు నిర్ణయించిరి.

కావున యావన్మంది రైతులు ఈ సదవకాశమును వుపయోగించుకొని జూలై, ఆగస్టు మాసములలో విత్తనంకొరకు చెరకు సాగుచేసి ఫ్యాక్టరీ పురోభివృద్ధికి తోడ్పడవలసినదిగా కోరడమైనది.

ఇట్లు,
మేనేజింగు డైరెక్టరు
కోవూరు కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్
నెల్లూరు

నెల్లూరు-27-6-80

నెల్లూరు జిల్లా ట్యుటోరియల్ విద్యారంగంలో!
14 సంవత్సరాల ప్రగతి!!

పి. టి. కాలేజి

పెద్దబజారు, నెల్లూరు

S. S. C., MATRIC; INTER,
B. A., B. Com., B. Sc., విద్యార్థులకు

గ్యారంటీ CLASS OR PASS

★ ఉద్యోగులకు రాత్రి క్లాసులు [Evening College]
★ పేదవిద్యార్థులకు ఉచిత బోధన [Free Education]

క్లాసులు పునఃప్రారంభం 10-7-80
ప్రిన్సిపాల్ - జె. ప్రసాద్. ఎం. ఏ.

గ్రామపంచాయతి - ఈదూరు. నెల్లూరుతాలూకా

టెండరు నోటీసు

ఈదూరు గ్రామపంచాయతీకి సంబంధించిన ఈ క్రింది పనులు చేయుటకు సీలువేయబడిన టెండర్లు సదరు పంచాయతీ కార్యాలయమువద్ద తే 14-7-1980 ది సోమవారం మధ్యాహ్నం గంటల వరకు పంచాయతీ సర్పంచ్‌గారిచేగాని లేక వారి అనుమతిపొందిన వారిచేగాని స్వీకరించబడును. టెండరు వేయదలచినవారు ఈ క్రింది 3 వ కాలములో చూపిన ఆయా పనులకు సంబంధించిన డిపాజిట్లు పంచాయతీ కార్యాలయములో చెల్లించి రశీదును టెండరుఫారముతోటి సమర్పించవలెను. టెండరుఫారమ్ నమూనా మరియు మిగతా వివరములకు ఆఫీసు పనిచేయువేళలలో తెలుసుకొనవచ్చును

—టెండరు వివరములు—

వ. నెం	పని వివరము	ఎస్టిమేటు మొత్తం	చెల్లించవలసిన ధరావత్తు
1)	పంచాయతీ మెటర్నిటీవార్డుయొక్క దక్షిణపు సరిహద్దు గోడకట్టుట.	రు 3000	రు 150
2)	నెలనాయి చెంగారెడ్డి ఇంటివద్దగల పారుదు కాల్వవద్ద గోడకట్టుట.	రు 2100	రు 105

చింతంరెడ్డి వెంకురెడ్డి
సర్పంచ్ - ఈదూరు గ్రామపంచాయతి, ఈదూరు

కె. ఏ. సి.

ప్రభుత్వ జూనియర్ కళాశాల

స్టోన్‌హౌస్‌పేట - నెల్లూరు-2

మా కళాశాల 3-7-80 వ తేదీన తెరువబడినది.

ఇంటర్ మీడియట్‌లో ఈ క్రింది గ్రూపులకు అడ్మిషన్లు ప్రారంభమైనది.

1. Mathematice - Physics - Chemistry
   English Medium - Telugu Medium
2. Biology - Physics - Chemistry
   English Medium - Telugu Medium
3. Commerce - Economics - Civics
   English Medium - Telugu Medium
4. History - Economics - Civics
   English Medium - Telugu Medium
5. Special Telugu - Economics - Civics
6. Vocational course Survey & Estimator
   English Medium

ఇంగ్లీషులో 40% మార్కులు ఉన్నవారు ఇంగ్లీషు మీడియం నకు అర్హులు. Vocational Course - కాంపోజిట్ లెక్కలతో ఉత్తీర్ణులైనవారికి మాత్రమే పరిమితము. Registration fee రు3-00లు State Bank లో "077-Edun-D-Pre University A-Registration" హెడ్డుక్రింద చెల్లించి-ఆ చలానా అన్ని ట్రూ కాపీలతో అప్లికేషను-మా కార్యాలయమునకు చేరవలసిన ఆఖరుతేదీ 15-7-80. ఒక గ్రూపుకంటె ఎక్కువ గ్రూపులను కోరువారు విడి విడిగా అప్లికేషనులు పెట్టుకోవలయును.

16-7-80 తేదీ తరవాత మా కార్యాలయమునకు చేరు దరఖాస్తులు స్వీకరించబడవు.

బొపనపల్లి వెంకటసుబ్బయ్య
ప్రిన్సిపాల్.

నెల్లూరు కబుర్లు

విశ్వకర్మ

మంత్రులు

రెవిన్యూ మంత్రి శ్రీ జనార్దనరెడ్డి చిన్న వాకాడువచ్చి ఈరోజు పోయారు. అప్రకటిత కార్యక్రమం ఇది, అయినా అందరికీ తెలుసు!

మీడియం ఇర్రిగేషన్ మంత్రి శ్రీ ఓబులరెడ్డి 5 తేది మధ్యాహ్నం వచ్చి సాయంత్రం తిరుపతికి పోతారు.

తొలిజల్లు

29 తేది సాయంకాలం ఒకజల్లుపడింది; అరవడుము కురిసివుంటుంది. వానతోటి పెనుగాలి; మళ్ళీ తుఫానా అనిపించింది. తర్వాత రెండురోజులు మబ్బులుకమ్మి ఉక్కపోతపడుతుంది. మళ్ళీ నిన్నటినుండి ఎండప్రవేశించింది.

సోమశిల నెర్రి

సోమశిల కట్టడంలో నెర్రివచ్చిందని, సిమెంటులో థర్మల్ ప్లేషన్ బూడిద ఎక్కువగా కలవడమే కారణమని ఒక తెలుగు దినపత్రికలో ఆత్మకూరు నుండి ఒకవార్తవచ్చింది.

దీనిమీద మేము అధికార, అనధికారికంగాకూడా విచారించాము. బూడిద కలిపారన్నది కుద్దఅబద్ధమని అధికారవర్గాలు అంటున్నాయి. నెర్రివిషయంకూడా వారు లేదంటున్నారు. కాని మాకు తెలియడం స్పిల్‌వే అడుగునచేస్తున్న కాంక్రీటు ఒకచోట నెర్రియిచ్చిందట. ఆకాంక్రీటుకూడా ఇంకా ఎక్కువ మందానికిరాలేదు. జరుగు తెంతగాగుల మంటంలోనే ఇదిజరిగిందని, అది స్వల్పవిషయమని అంటున్నారు. అది ఎప్పటిలోపంవల్ల ఏర్పడిందికాదనికూడా అంటున్నారు.

ఒకసంగతి: ఇప్పుడున్న సోమశిల ఎస్ ఇ శ్రీ సత్యనారాయణకు నిజాయితీ పరుడైన అధికారి అనిపేరు. ప్రాజెక్టులో ముఖ్యమైన పివని జరుగుతుందిగా, అది పూర్తిఅయ్యేవరకు ఆయనకు బదిలీకూడా పోదట. అందువల్ల ప్రాజెక్టు పని విషయంలో మనం నిశ్చింతగా వుండవచ్చునేమోననిపిస్తుంది.

దీక్షలు

విద్యుత్ శాఖోద్యోగుల ఎస్ ఇ. ఆఫీసుముందు గుడారం వేశారు. ఏదో ఐదరిల గొడవట. అయినా చిన్నదానికి పెద్దదానికి ఆమరణ దీక్ష అంటే విలువ లేకుండా పోతుంది!

'నిప్పో'లో కూడా ఎం. వి. కృష్ణయ్య యూనియన్ దీక్షట. కృష్ణారెడ్డిలో పనిచేసే కృష్ణయ్యతోకూడా సర్దుకునే వీలులేదా?

ఎస్. పి.

శ్రీ పి. రాముడు ప్రత్యేకశిక్షణకు 13 తేది ఢిల్లీ వెడుతున్నారు. నెలరోజులు ... [illegible]

రిసెర్చి స్టేషను

రైస్ రిసెర్చిస్టేషనులో మిగిలిన పనులు ... [illegible] నెల్లూరు వాళ్ళదనం. అది చేయవలసిన పనిని చేయకపోవడానికి కారణం ... మాత్రాలు ఇప్పుడు కోపలా పాపం వుల్లి చిన్నబోయింది. మాప్రాక్టికల్ పరిశోధనలు, అతీతంలయం అంటూ ఒక దీర్ఘమైన ఆపాట ప్రాముకోసం పుచ్చుకున్నారు. వారి నమూనాలోనే లేగలేదు. అదికాదు ఏమిటి: తాము వ్యక్తిమంగా పనిచేస్తున్నామని తాము చెప్పుకోవడంకాదు: అటువంటి ఆఫీసర్లుయొక్క పైఅధికారులు గుర్తించాలి కావాలిసింది; మేము కోరేది అదే.

ఉద్యోగిమీద జులుం

కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకిలో డబ్బుకట్టడానికివచ్చిన వాసిన్నగారి ఇండ్ల రామిరెడ్డి అనబడువ్యక్తి దిన నాలుగు బంగారు గాజులు 1 తేది పొయ్యాయట. ఆయన పోలీస్ రిపోర్టుచేశారు. మరుసటిరోజు సెంట్రల్ క్రైంబ్రాంచివాళ్ళు బ్యాంకు ఉద్యోగుల్లో ఒకర్ని తీసుకుపోయి చిత్రహింసలు పెట్టి అవమానపర్చారట. అసలు నిజంగా గాజులు పొయ్యాయా? ఎవరుతీశారు అనే విచారణలేకుండా ఈ జులుం ఏమిటి? ఈ సంఘటనలో ఉద్యోగులు ఉద్రిక్తులై కలెక్టరుకు ఫిర్యాదుచేశారట. పోలీస్ కఠినంగా వ్యవహరించవలసిందేకాని, అందులో విచక్షణ అవసరం. *

హత్యలు : మానభంగాలు

టౌనులో ఒకేరోజున ఒకే సమయంలో రెండు హత్యలు - 28 తేది రాత్రి 8, 8-30 గంటలప్రాంతంలో బాలాజీనగర్‌లో ఒకటి; సరిగ్గా అదే సమయంలో నవాబుపేటలో మరొకటి. ఒక హత్య డబ్బుకోసంజరిగితే, మరొకటి కక్షతో జరిగింది.

డబ్బుకోసం ఎం. వినాయక చెట్టియార్ (50) అనే మద్రాసువాసిని బాలాజీనగర్ వద్ద ఎవరో హత్యచేసి పారిపోయాడు. చెట్టియార్ హోల్‌సేల్ కూరగాయల వ్యాపారట; నెల్లూరు కూరగాయల మార్కెట్‌కు ప్రతిరోజూ లారీలలో కూరగాయలు సరఫరాచేస్తాడట. ప్రతి శనివారం మద్రాసునుండివచ్చి, మార్కెట్లో డబ్బు వసూలుచేసుకొని, రాత్రి బాలాజీనగర్లో తన స్నేహితుడింట్లో వుండి, మర్నాడు పొద్దున్నే మద్రాసు వెళ్ళడం అతనికి మామూలట.

28 తేదీనకూడా యథాప్రకారం మద్రాసునుంచి వచ్చి, మార్కెట్‌లో రావల్సినడబ్బు హెచ్చుతక్కువ 28 వేల రూపాయలు వసూలు చేసుకుని, వీరాస్వామి అనే మరొక కూరగాయల వ్యాపారితో కలిసి రిక్షా ఎక్కాడు.

రిక్షా బాలాజీనగర్ సెంటర్ చేరుకోగానే, ఎవరోగుర్తుతెలియని మనిషొకడు రిక్షానడ్డగించి, కత్తిచూపి బెదిరించాడట. అతని బెదిరింపువాలకం, కత్తిగిత్తిచూసి రిక్షావాడేగాక, వీరాస్వామికూడా బెదిరి పారిపోయారట. పాపం, చెట్టియారొక్కడే ఆయిపోయాడు. అంతే, చెట్టియార్ను ఒళ్ళంతా చితకబొడిచి, చేతిసంచి పెరుక్కొని ఉడాయించాడువాడు. ఆ కత్తిపోట్లకు చెట్టియార్ అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడు.

అదేసమయంలో నవాబుపేట పోలీస్ స్టేషన్ ఎదురుగా వెట్టిపల్లి నరసింహం (46) అనే లారీయజమానిని నరకుంట చినపెంచలయ్య, నరకుంట రాఘవయ్య అనేవాళ్ళు గొడ్డళ్ళతో నరికి చంపారు.

హతుడు నరసింహంను చినపెంచలయ్య బావమరిదట. నరసింహం తన భార్యను - అంటే చినపెంచలయ్యచెల్లెల్ని సరిగ్గా చూసేవాడు కాదట. ఆ కోపం; దానికితోడు లారీకి సంబంధించిన తగాదాలేవో షణ్ముఖల ఇద్దరిమధ్య- హత్యకివి కారణాలైనట్లున్నాయి.

నరసింహం సైకిల్‌మీద వెళుతుండగా వెనకనే చినపెంచలయ్య రాఘవయ్య మోపెడ్‌మీద వచ్చి గుద్దారట. క్రిందపడిన నరసింహంను గొడ్డళ్ళతో నరికి పారిపోయారట. నరసింహం హాస్పిటల్లో చనిపోయాడు.

ఈ రెండు హత్యల్లో యింతదాకా అరెస్టులులేవు. నరసింహం హత్యలో హంతకులు ఫలానా వాళ్ళని అయినా తేలింది; చెట్టియార్ హత్యలో అదీ తేలలేదు. ఇక మన పోలీసులు పోలిదిరిసి హంతకుణ్ణి అరెస్టుచేసేదెప్పటికి?

ఈ హత్యలతర్వాత టౌనులోపోలీసు కాస్తమెలకువగా వుంటూంది. రాత్రిళ్ళు గస్తీగ్గ తిరుగుతున్నట్లున్నారు. ఎ.ఎస్.పి. శ్రీ ఎం. భాస్కరయ్య, రాత్రి పగలు నిగామం లేకుండాతిరుగుతున్నారు అయినా టౌన్లో హత్యలేకాదు దొంగతనాలు, రౌడీయిజం, విచ్చలవిడి పెరిగిపోతున్నాయి. పోలీసు కాస్త కఠినంగావుండక పోతే భద్రతన్నదే లేకుండాపోతుంది.

హత్యకు దారితీసిన ప్రేయసీప్రియుల తగాదా

కావలితాలూకా మునుమూడులో 24తేది రాత్రి కోతిపోక పిచ్చమ్మ (25) అనే అరుంధతీయ యువతిని ఆమె ప్రియుడే హత్యచేశాడట.

పిచ్చమ్మ ఏడేళ్ళుగా కట్టుకున్న భర్తను వదిలిపెట్టి, అదేగ్రామానికి చెందిన మన్నెమేలి రమణారెడ్డి (30) తో అక్రమసంబంధంపెట్టి, యానాదికాలనీ సమీపంలో ఒంటరిగా ఒక గుడిసెవేసుకుని వుంటూందట; రమణారెడ్డి వస్తూపోతూవుండేవాడట. ఆ రాత్రి బాగా పొద్దుపోయేదాకా ప్రేయసీప్రియులిద్దరికీ కీచులాడుకున్నారట. మర్నాడు ఉదయం పిచ్చమ్మ- పెండెంట్ల క్రిందపడి. పోరు ముక్కమూసి, బలవంతంగా చంపినట్లు శవపరీక్షలో తేలిందట.

రమణారెడ్డి పరారయ్యాడు, అతనితోకూడా మరి ఒకరిద్దరికికూడా ఈ హత్యతో సంబంధం వుండివచ్చునని పోలీసులు అనుమానిస్తున్నారు. అనుమానమేగాని, అరెస్టులులేవు యింకదాకా!

గూడూరులో మానభంగం

గూడూరు గిరిజనకాలనీలో 28 తేది రాత్రి గారి వెంకటమ్మ (16) అనే హరిజన యువతిని ముగ్గురు 'మగపురుషులు' బలవంతంగా లాక్కుపోయి మానభంగం చేశారట.

చెవుగాల పోలయ్య, పుచ్చలపల్లి సుబ్బరామయ్య అనే హరిజనులు, పఠాన్ ఖాజాఖాన్ అనే ముస్లిం అర్ధరాత్రి సమయంలో వెంకటమ్మ యింట్లో దూరబడి ఆమె భర్తను రావద్దన్నా, ఆమెను బలవంతంగా ఎత్తుకుని, దగ్గరల్లో బయుర్లలోకి తీసుకెళ్ళారట. అక్కడ పాపం, ఆమెను ఆ పాపోలు చెరిచారట. మిగతా ఇద్దరూ తమవంతుకోసం కాచుకుని వున్నారట. ఈ లోగా ఆమె భర్త పదిమందినీ పోగేసుకుని అక్కడికివచ్చేసరికి, ముగ్గురు మగధీరులూ కాలికి బుద్ధిచెప్పారట.

రెండోరోజుకి ముగ్గుర్నీ పట్టేసి అరెస్టు చేశారు డి ఎస్. పి. శ్రీ పి. వి. సుబ్బారావు. ★



నూరు రూపాయల నోటుగా భ్రమింపజేసే బిస్కెట్ కాగితం ముందుభాగం

నూరు రూపాయల నోటుగా బిస్కెట్ కాగితం చెలామణి!

"గొర్రెలనుతినువారు గోవిందకొట్టురు బర్రెలను తినువారు వస్తారయా" అని నందామయా తత్వం. కానీ బర్రెలను తినే వారికోజులూ పోయాయి. ఇప్పుడు బర్రెలను తినువారు బుద్ధిగుమన్నారు. ఏనుగుల మింగేవారు తయారవుతున్నారు. ఫలానా రంగంలో అని ప్రత్యేకించి చెప్ప నక్కేరు: పైనుంచి క్రిందదాకా అందరూ వీరే.

ఒకప్పుడు కరెన్సీనోట్లకు బదులు అచ్చం అదేమాదిరి దొంగనోట్లు అచ్చు వేయించి, లక్షలకు లక్షలార్జించి, దేశ ఆర్థిక వ్యవస్థలో 'పారలల్ ఎకానమీ'ని సృష్టించారు కొందరు. వాళ్ళంతా ఇప్పుడు వాహినీవారి 'పెద్దమనుషుల'గా, దర్పంగా దర్జాగా, కొండకచో గౌరవంగా చెలామణి అయిపోతున్నారు. వాళ్ళు బర్రెలను తినే వారు.



ఇతనే ఆ మోసగాడు
శివారెడ్డి శేషురెడ్డి

సదరు బర్రెలను తినేవాళ్ళు పోయారు; ఇప్పుడు దొంగనోట్ల పేరుతో బొమ్మ నోట్లను చెలామణిలోకి తెచ్చి, అమాయకుల నెత్తిన కుచ్చుం టోపీవేసే సరికొత్త జాతి తెరమీదికెక్కింది. ఆ జాతికి చెందిన ఒకానొక ప్రముఖుడు దాదాపు ఇరవయేళ్ల ఈ స్వతంత్ర భారతదేశంలో స్వేచ్ఛగా యధేచ్ఛగా రకరకాల దొంగతనాలు, మోసాలు, గీసాలు చేసి, దర్జాగా కాలం గడిపి, మొన్న 30 తేదీన అవతారం చాలించాడు-అంటే శ్రీ గవర్నమెంటువారికి ప్రధాన అతిథిగా అయ్యాడన్నమాట.

వారి నామధేయం శివారెడ్డి శేషురెడ్డి. ఇక్కడొక వివరణ లాంటిది అవసరమవుతుంది మా 'శివారెడ్డి' పూర్తిపేరుకూడా శివారెడ్డి శేషురెడ్డే. ఐతే ఆయన పాపం, దొంగనోట్లకోసం సంఘంలో తెలుసుకుని ఉన్నారట. వాళ్ళగా సాయంత్రం ఒకటికి మాదిరిగా దొంగనోట్లున్నాయని నమ్మించి పున్నాడు శేషురెడ్డి. తర్వాత వారుకూడా పోలీసులకు తమను శేషురెడ్డి మోసం చేసినట్లు ఫిర్యాదు చేశారు.

ఎ. ఎస్. పి. శ్రీ దాస్య-గయ్యదేకల్లో దిక్కు-కునే సమయానికి, శేషురెడ్డి దగ్గర దొంగ వందరూపాయల నోట్లు రెండు వున్నాయి. వాటిలో ఒకదానిమీద A J 61-092936 అని; మరొకదానిమీద A A 47-016607 అని వుంది. సాధారణంగా బిస్కెట్‌నోట్లనబడే బొమ్మ నోట్లమీద 'చిల్డ్రన్స్ రిజర్వ్‌బ్యాంక్' అని వుంటుంది-తమాషాకు అట్లావేస్తారు. ఈ రెండు నోట్లమీదకూడా ఆ అక్షరాలున్నాయి. ఐతే వాటిమీద 'Reserve Bank of India' అని రబ్బర్ స్టాంపు ముద్ర వుంది. పోతే, '100 నెంబర్లు' అనివుంటే కానీ, రూపాయలని లేదు. ఆ నోట్లను చూస్తుంటేనే తెలిసిపోతుంది అవి దొంగ నోటుకూడా కావు: ఉత్త బొమ్మనోట్లేనని. అసలు రంగులోనే తేడా స్పష్టంగా కనబడుతుంది. నోటుకు రెండోవైపు అయితే మరీ స్పష్టంగా తెలిసిపోతుంది.

శేషురెడ్డిని ఇంటర్ స్టేట్ బిజినెస్‌గా వుంది. పోలీసులు నెల్లూరేగాక, తమిళనాడు, కర్నాటక రాష్ట్ర పోలీసులుకూడా చాలాకాలంగా కన్నుకాయలుగాచేట్లు ఎదురు చూస్తున్నారట. అన్ని పోలీసు స్టేషన్ల లోనూ శ్రీవారి చిత్రపటాలున్నాయట. ఐనా ఇన్నేళ్ళుగా వారు తప్పించుకు తానొక్కడే తిరుగుతున్నాడంటే, అందులో ఆయన నైపుణ్యం ఎంతవుందో మన పోలీసుల సామర్థ్యంకూడా అంత వుందని అర్థం. పైగా నెల్లూరులో తన యింటికి ఒక ప్రభుత్వ కార్యాలయానికి బాడుగకు ఇచ్చాడంటే, అతని చాకచక్యం ఏమని కొనియాడాలి! ఎంతవరకు నిజమో తెలియదుగానీ, మొన్న పోలీసులు పట్టుకున్నప్పుడు, చిద్విలాసంగా ఒక నవ్వు నవ్వి, 'ఇప్పుడా, దీనికన్ను పట్టి కొనేది' అన్నాడట-గుమ్మడికాయ మింగి నప్పుడు లేదూనీ గుంజుకుపోయి కొప్పునా అన్నట్టు. ఇంకొకమాటకూడా విన్నాము-సూళ్ళూరుపేటలో ఒకాయనకు లక్ష 25 వేల అసలు రూపాయలకు ఐదులక్షల రూపాయల బొమ్మనోట్లు ఇవ్వడానికి పెద్దమనుషుల ఒప్పందం కుదిరిందని; సదరు ఒప్పందం ఈ నెలాఖరులోగా అమలుజరగాల్సి వుందని. ఈలోగా పోలీసువాళ్ళు కబురు తెలిసి రసాభాసం చేశారని అంటున్నారు.



నోటు వెనుక భాగం

దొంగనోటుమాట దేవుడెరుగ్గానీ, అసలు నోటు చూసికూడా ఏండ్లు పూండ్లయింది బాబో అని నెత్తికోరూ బాదుకుంటున్నాడు.

ఆ శివారెడ్డి శేషురెడ్డిగారిది నెల్లూరే నట; దర్గామిట్టలోని యానాది సంఘంలో యిటీవలదాకా ఆర్. టి. ఓ. ఆఫీసుండిన భూరిభవనం వీరి సొంతమేనట. ఈయన దొంగనోట్లు అచ్చు గిచ్చు వేయించడట. పిల్లకాయలు తమాషాగా ఆడుకోడానికి వుపయోగిస్తారే బిస్కెట్ నోట్లు; వాట్ని కొత్త షోకుచేసి దొంగనోటుగచెప్పి మార్పిడి చేస్తాడట. అతనివద్ద 36 వేల రూపాయల దొంగనోట్లు చెలామణికి సిద్ధంగా ఉన్నా యన్నవార్త మొన్న సోమవారం ఇటలిజెన్స్ డి. ఎస్. పి. శ్రీ నరసింహారెడ్డి తెలిసినదింది.

అప్పటికే శివారెడ్డి శేషురెడ్డి వలలో ఇద్దరు చిక్కుకుని వున్నారట. కాకినాడకు చెందిన సి న్నమనేని బాబురెడ్డి అనే ఆయన రు 1500 లు, టి. సాంబశివరావు అనే విజయవాడ వాసి వెయ్యిరూపాయలు ముందు చెల్లించుకుని

ఏమైనా, ఆ బొమ్మనోట్లను చూస్తుంటే, వాటికికూడా ఆశపడి మోసపోయే ప్రబుద్ధులుంటారా అనిపిస్తుంది. కొంచెం గుచ్చిగా చూస్తే అది పిల్లకాయలాడుకునే కాగితం ముక్క అని తెలిసిపోతుంది. వాటికికూడా తయారవుతున్న దొంగల్ని సునాయాసంగా మోసంచేస్తున్న 'దొంగలకు దొంగ' శివారెడ్డి శేషురెడ్డి ఇప్పుడు జైల్లో వున్నాడు.

★

అన్ని స్కూలు యూనిఫారం వస్త్రములు
కాటన్, టెరీకాటన్‌లలో లభించును.

పాఠశాలలు పునఃప్రారంభము మరియు
వివాహాది శుభకార్యముల సందర్భమున అన్నిరకముల
సూటింగులు, షర్టింగులు మరియు డ్రెస్ మెటీరియల్స్
సరిక్రొత్త డిజైనులలో వచ్చియున్నవి.

ఒకసారి మా షాపును విచ్చేసి మా ప్రత్యేకతను గమనించండి.

తొండెపు బ్రదర్స్
మఫత్‌లాల్ షో రూమ్
ట్రంకురోడ్డు — నెల్లూరు-524 001
PHONES : Shop : 990 Resi : 606

A NAME TO REMEMBER
BHARANI
For
READYMADE GARMENTS
And
BETTER TAILORING
Bharani Textiles
Phone : 444
Trunk Road - NELLORE

నా సోదరుడు
డా॥ బత్తపాలర ఘురామ రెడ్డి
వధిన
డా॥ బత్తపాల మంజరి
ఉన్నతోద్యోగంకొరకై రేపెల్ల
9 తేది ఇరాన్ వెళ్తున్న
శుభసందర్భంలో వారికివే నా
హార్దిక శుభాకాంక్షలు.
డి. కృష్ణారెడ్డి

వైట్ & బ్లాక్
రూబి & గ్రీన్
మార్బుల్ ఫౌండేషన్ స్టోన్స్,
పాలరాయి గేట్ నేం ప్లేట్స్‌కు
ముని ఆర్ట్స్
Regd. UNIT
సంతపేట - నెల్లూరు
Phone: 1592

స్థలం అమ్మబడును
బాలాజీనగర్ రైస్‌మిల్లు దగ్గరలో,
122/166 వ ఇంటినెంబరు గలిగినది
60 అంకణముల స్థలం అమ్మబడును.
—వివరములకు—
ఎ. చంద్రయ్య & కంపెనీ
వినాయకహాల్ ప్రక్కన
నెల్లూరు

NOTICE

Notice is hereby givin that Sri V. Prakasham, S/o Sri Lakshmikantham, 15/84, Brindavanam, Nellore who has been our Honey Deposit Canvasser has resigned and his agreement with the Bank to collect the Honey Deposit has been ceased already and therefore he has no more authority to collect money from the Honey Deposit Account holders on behalf of the Bank. If anybody entrusts collection of such money to the said Sri V. Prakasham he will do so at his own risk and the Bank will not be bound for the payments so made.

MANAGER,
Karnataka Bank Ltd,
Nellore Branch

Place : Nellore, Date : 3-7-80

NOTICE

Notice is hereby given that Sri S. Penchalaiah, S/o. Sri S. Masthanaiah at present residing at the Town Hall, Nellore who has been our Honey Deposit Canvasser has resigned and his agreement with the Bank to collect the Honey Deposit has been ceased already and therefore he has no more authority to collect money from the Honey Deposit Account holders on behalf of the Bank. If any body entrusts collection of such money to the said Sri S. Panchalaiah he will do so at his own risk and the Bank will not be bound for the payment so made.

MANAGER
Karnataka Bank Ltd,
Nellore Branch

Place : Nellore, Date : 3-7-8[illegible]

VIMAL
A RELIANCE PRODUCT
"LORD WEST"
SUITING
Auth. Dealers
modern stores
TRUNK ROAD
NELLORE

జగదీశ్ టైట్లర్ సంజయ్‌గాంధీకి వారసుడు కాగలడా?

(1వ పేజీ తరువాయి)

టి చేసినారు. సంజయ్ సలహాలతో ముఖ్యమంత్రులైన కొందరి స్థితికూడా దయనీయమై పోయిందంటున్నారు. సంజయ్ వుండే పరిస్థితుల్లో నోరు తెరవలేదు. ఇప్పుడు వీరు నోరు తెరవలేని పరిస్థితి ఏర్పడింది. ప్రధాని ఇందిరాగాంధీకి తమ మధ్యవుండిన లింకే సంజయ్‌గాంధీ. ఆయన పోవడంతో వీరికి ఆమెతో సంబంధం తెగిపోయినట్లయింది. యూత్ కాంగ్రెస్‌లో కూడా అందరూ సంజయ్‌వద్ద చనువున్నవారు కారు. ఆయనవద్దకు చొరవగా పోగలిగినవారు, స్వతంత్రంగా మాట్లాడగలిగినవారు జగదీశ్ టైట్లర్, మాధవరావు సింధియా, కమల్‌నాథ్, చరణ్‌జిత్ చెనానాలాంటి కొద్దిమందేనట. వీరందరూ ఎం.పి.లే. వీరికి ఇందిరాగాంధీవద్ద ఎంతవరకు చొరవ వుండేది తెలియదు. అందువల్లనే ఇందిరాగాంధీవద్ద, పార్టీలో తమ ప్రాధాన్యతను కొనసాగించుకోడానికి యూత్ కాంగ్రెస్‌ వారు మార్గాలు అన్వేషిస్తున్నారు. ఇతరులకంటే, ఇందిరాగాంధీ కుటుంబం నుండే ఒకరితో సంజయ్ లోటును పూరించుకోవాలని ప్రయత్నిస్తున్నారు. సంజయ్ ధర్మపత్ని శ్రీమతి మేనకకు సంజయ్ స్థానం ఇవ్వమంటున్నారు. ఇందిరాగాంధీ పెద్దకుమారుడు రాజీవ్ గాంధీని రంగంలోకి తీసుకురమ్మంటున్నారు. కాని ఇద్దరూ రాజకీయాలకు కొత్తవారు. మేనక అన్నా ఒక పత్రిక సంపాదకురాలు; పరోక్షంగా అయినా రాజకీయాలతో పరిచయం వుంది. రాజీవ్‌గాంధీకి విమానాలు నడపడం తప్ప, ఇంకొక ప్రపంచం తెలియదు. సంజయ్‌కి వీరికి పోలికేలేదు. సంజయ్ అంతటి వ్యక్తి ప్రధానికికాని, యూత్ కాంగ్రెస్‌కు కాని దొరకడం దుర్లభమే.

యూత్ కాంగ్రెస్ ఎం.పి.లలో జగదీశ్ టైట్లర్ స్థానం కొంతవరకు ప్రత్యేకంగా వున్నట్లుంది. ఈయన ఢిల్లీనగరంనుండి ఎన్నికైనవారు. ఈయనకు ప్రధాని అధికారనివాసంలో ఒక ఆఫీసుగిరి వుండటం. ఒక మామూలు పార్లమెంటు సభ్యునికి ప్రధాని గృహంలో ఒక కార్యాలయం అంటూ ఏర్పాటుకావడం ఇదే ప్రథమమట. అందుకే దీన్ని చరిత్రాత్మకమంటున్నారు. టైట్లర్ ప్రధాని నివాసంలో ఏ బాధ్యతలు నిర్వహిస్తున్నట్లు అనేది ఎవ్వరికీ అంతుబట్టని ప్రశ్న. ఒక పత్రికావిలేఖరి ఆయన్నే ప్రశ్నించాడు. ప్రధాని నివాసంలో నువ్వు ఎప్పటినుండి కూర్చుంటున్నావు, ఏమి చేస్తున్నావు, నీకు అక్కడ ఒక ఆఫీసంటూ వుందా అని అడిగాడు ఆ విలేఖరి. తాను మార్చి 8 తేది నుండి ప్రధాని నివాసానికి హాజరవుతున్నానని, కార్యాలయమంటూ ప్రత్యేకంగా ఏమీలేదని టైట్లర్ చెప్పాడు. తన వద్దకు కోర్కెలతో, ఫిర్యాదులతో, పిటిషన్లతో దూరదూరాలనుండి కూడా వచ్చే అసంఖ్యాకులైన జనం సమస్యలను శ్రద్ధగావిని, అన్నీ సొంతంగా వ్రాసుకొని, తనకు నివేదించమని ప్రధాని తనను ఆదేశించిందని, తాను ప్రధాని గృహంలో చేస్తున్నపని అదేనని టైట్లర్ చెప్పాడు. ఈ పనైనా చిన్నదికాదు; ఒకవిధంగా ప్రధాని విశ్వాసానికి పాత్రుడై వుంటేనే తప్ప ఈపని అప్పగించడం జరగదుగదా!

జగదీశ్ టైట్లర్ సంజయ్‌గాంధీ అంతరంగిక మిత్రుడనేది నిర్వివాదాంశం. సంజయ్ అభిమానాన్ని సంపాదించడానికి ఎంతోమంది టైట్లర్‌ను మంచిచేసుకోవడం జరుగుతుంటుంది. ఎవ్వరికీ తెలియదు; ఆ మధ్య టైట్లర్ సతీ సమేతంగా నెల్లూరుకుకూడా వచ్చిపోయాడు ఒక ఎం.ఎల్.ఏ. ఆయన్ను ఢిల్లీనుండి అనుసరించి, తిరుపతిలో వెంకటేశ్వరస్వామిని దర్శింపజేసి జన్నవాడ కామాక్షితాయిని సేవింపజేశాడు. ఇది ఎందుకు వుదహరించవలసి వస్తున్నదంటే, సంజయ్‌తో అతనికున్న సాన్నిహిత్యాన్ని తెలియజేయడానికే. అంతమాత్రాన అతను యూత్ కాంగ్రెస్‌కు సంజయ్ వారసుడు కాగలడనుకోగలమా? సందేహమే.

సంజయ్ మరణంతో పాత కాంగ్రెస్ నాయకులందరూ తిరుగా ఇం. కాం.లోకి రాగలడమనుకోవడం కేవలం భ్రమే అవుతుంది. సంజయ్‌ని విరోధించినవారికి, అతన్ని అప్రతిష్టపాల్జేసిన వారికి ఇందిరాగాంధీ ప్రవేశం ఇస్తుందంటే నమ్మలేము. సంజయ్ విషాదమరణం అలాంటివారిపట్ల ఆమెపై ఇదివి దృఢతరం చేస్తుంది కాని, సడలించదు. ఇతరకారణాలతో, అంటే అర్స్ కాంగ్రెస్ ఉనికిలేకుండాపోయింది కాబట్టి, ప్రజాబలం వున్న కాంగ్రెస్ ఇందిరాగాంధీదే కాబట్టి, అందులో చేరితే తప్ప తమ రాజకీయజీవితానికి వెలుగులేదు కాబట్టి పాతనాయకులు చేరవచ్చు; వారిని చేర్చుకోవడం ఆమెకూ బలం కావచ్చు. అంతవరకే!

ఏమైనా సంజయ్ మరణంవల్ల రాజకీయ రంగంలో, ముఖ్యంగా ఇం.కాం.లో మార్పులుండితీరుతాయి. అవి ఎటువంటివి అనేది ఇప్పుడే వూహించలేము. ★

పెండ్లిండ్లు

[4వ పేజీ తరువాయి]

తమ్ముడు, ఆత్మకూరు స్టేట్ బ్యాంకి (ఎడిబి) ఉద్యోగి మహమ్మద్ సత్తార్‌కు; జనాబ్ మహమ్మద్ అబ్దుల్ రసూల్‌సాహెబు కుమార్తె షంషీర్ బేగంకు 1[illegible] [illegible] బంగ నాయకులపేటలో వధువుయింట వివాహం జరిగింది.

పూలతోట పెండ్లి

సూళ్ళూరుపేట తా. పూలతోట వస్త్ర దయమిత్రుడు శ్రీ ఎ. బలరామనాయుడు కుమార్తె నిర్మలకు; శ్రీ పి. కృష్ణమనాయుడు కుమారుడు రాజేంద్రప్రసాద్‌కు ఎం. ఎస్సి. (అగ్రి) 18 తేది మద్రాసు అబిట్స్‌బరీలో వివాహం వైభవంగా జరిగింది.

పెద్దాసుపత్రి

పెద్దాసుపత్రి సెక్రెటరీ శ్రీరాచపూటి వెంకటేశ్వర్లు కుమార్తె యశోదారాణికి; శ్రీ నాగసూరి నరసింహులుశ్రేష్టి కుమారుడు సుధాకర్‌కు బి. కాం. 26 తేది నెల్లూరు అశోక్ హోటల్ కళ్యాణ మండపంలో వివాహం జరిగింది.

కదిరి కళ్యాణం

కడప మండలీయుడు, నెల్లూరునివాసి, ట్రాక్టర్, వ్యాపారి శ్రీ అట్ల కొండారెడ్డి కుమారుడు రామమోహనరెడ్డికి, కదిరి తాలూకా కాళసముద్రంవాసి శ్రీ దుసాని పక్కీరారెడ్డి కుమార్తె శారదకు 26 తేది కదిరి నృసింహుని సాన్నిధ్యంలో కళ్యాణం జరిగింది.

వేదాయపాళెం పెండ్లి

వేదాయపాళెంవాసి శ్రీ దబ్బల. వి. సుబ్బారావు కుమార్తె గిరిజకు; చిట్టగుంట శ్రీ వి. రామకృష్ణరావు కుమారుడు, రైల్వే ఉద్యోగి వి.ఎస్. మూర్తి. ఎం.ఎ.కి 28 తేది తిరుచానూరులో వివాహం జరిగింది.

ఎర్వి రమణారెడ్డి

ధరీ కొయ్యలవ్యాపారి, నెల్లూరులో ఏకైక ఏ. సి. థియేటరు "శ్రీరాం" యజమాని, మాటపెళుసైనా మర్యాదస్తుడు శ్రీ ఎర్. వి. రమణారెడ్డి కుమార్తె ప్రమీలకు; పాకల, శ్రీ బత్తుల శంకరరెడ్డి కుమారుడు రామకృష్ణకు 26 తేది నెల్లూరులో శ్రీ వెంకటేశ్వర కళ్యాణమండపంలో వివాహంజరిగింది.

అనంతపురం పెండ్లి

విద్యానగర్ కాలేజి మాజీప్రిన్సిపాల, అనంతపురం పోస్టుగ్రాడ్యుయేట్ సెంటరు డైరెక్టరు నెల్లూరు జిల్లావు శ్రీ వై. విశ్వనాథం చిన్నకుమార్తె లక్ష్మీదేవి (ఉమ)కు; గుంతకల్లు స్పిన్నింగ్ మిల్సు చేర్మెన్ శ్రీ బట్టా పెద్దవెంకటస్వామి చిన్నకుమారుడు రామన్నకు 28 తేది అనంతపురం శ్రీ సత్యసాయి కల్యాణ మండపంలో వివాహం జరిగింది.

సుందరమహల్

వడుగుపాడు 'సుందరమహల్' ప్రొప్రయిటరు శ్రీ బెట్ట బలరామరెడ్డి కుమార్తె అనిత;స్వర్గీయ బొట్లపాటి సుబ్బారెడ్డికుమారుడు వంశీ వివాహం 26తేది సుందరమహల్‌లో, బస్ యజమాని వై.కె.ఆర్. స్వాగతాదరాలతో జరిగింది.

వ్యవసాయశాఖ

వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టరు కార్యాలయోద్యోగి శ్రీ డి.వి. సుబ్బారావు. అంటే చిత్రదర్శకుడు శ్రీ ఆమంచర్ల శేషగిరిరావు బావమరది, కుమార్తె లలిత కుమారికిఎం.ఎ.(పి):స్వర్గీయ ఆమంచర్ల విశ్వనాథం కుమారుడు కెప్టెన్ డాక్టర్ ఎ. వి ఎస్. గంగాప్రసాద్‌కు 26 తేది ఆర్యవైశ్య కళ్యాణనిలయంలో వివాహం జరిగింది.

మోహనమ్మ కుమార్తె

శ్రీ అత్తివరపు దశరథరామిరెడ్డి-స్వర్గీయ మోహనమ్మల కుమార్తె అనూరాధకు, చెరో సంగము శ్రీ చిట్టమూరు చిన్నపరెడ్డి కుమారుడు హరినారాయణరెడ్డికి 25 తేది లక్ష్మీహాలులో వివాహం జరిగింది. ★

పంచాంగం

వర్ష విచారణ

జూలై 10 తేది నుండి ప్రారంభమయి వర్షం కురియుటకు హేతువైయున్నది. జూలై 5 తేదినుండి 12 తేదిలోగా వర్ష యోగము.

పునర్వసు కార్తె

జూలై 5తేది రాత్రి గం 12.57 లకు పునర్వసుకార్తె ప్రవేశం మేఘశక సుస్పష్టి.

సుముహూర్తములు

6, 7, 9 10 తేదీలు ముహూర్తములు కలవు.

జూలై తిథులు

5 శని	అష్టమి	రా.	12.17 గం.వ.
6 ఆది	నవమి	రా.	9.44 ,,
7 సోమ	దశమి	రా.	7.21 ,,
8 మంగళ	ఏకాదశి	సా.	5.19 ,,
9 బుధ	ద్వాదశి	మ.	3.21 ,,
10 గురు	త్రయోదశి	మ.	1.44 ,,
11 శుక్ర	చతుర్దశి	మ.	12.34 ,,

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి ★

నెల్లూరు జిల్లా కోర్టులో
A. S. 73/79
మద్దిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి —అప్పిలెంటు
Vs
పూనూరు శేషారెడ్డి సా. జనతాపేట, కావలి అనువారు —రెస్పాండెంటు
నోటీసు
పై నెంబరున అప్పీలులో మీకుగల ఆక్షేపణలను 14-7-80 తేదిన పగలు 10 గంటలకు పై కోర్టుకుహాజరై తెలుపుకొనవలయును. లేనియెడ యక్సుపార్టీగా వుత్తర్వు చేయబడును.
—పి. నాగేశ్వరరావు,
అప్పిలెంటు తరపు అడ్వకేటు.

ఇల్లు కావాలి!
దెక్కేమిట్ట, కాంతినగర్, రామమూర్తి నగర్, గాంధీనగర్, ప్రాంతములో 60 అంకణాల ఖాళీజాగాలో క్రిందపైన కలసి షుమారు 30 అంకణముల కట్టుబడి గలిగిన అధునాతనమైన భవనం కావలెను. అమ్మగోరువారు వివరాలతో ఈ క్రింది అడ్రసుకు వ్రాయవచ్చును.
బాక్సు నెం 302
C/o. జమీన్‌రైతు, నెల్లూరు

విజయ సుపారి
72 మొలగొలుకులు
మంచి శుద్ధిచేసిన, బాగుగా మొలకెత్తు విత్తనాలు మా వద్ద రెడీగా వున్నవి.
—సంప్రదించండి—
ముండిపాటి గోపాలరెడ్డి
కాకుపల్లి
ముత్తుకూరు రోడ్

ఆల్విన్ రెఫ్రిజిరేటర్లు
ALLWYN
India's only refrigerator with ROLL BOND Freezer.



Available in 7 sizes
ALLWYN
India's largest-selling refrigerator
SALES & SERVICE
బాబు ఎలక్ట్రానిక్స్
కాపువీధి - నెల్లూరు
ఫోన్ : 1212

జమీన్‌రైతు చందా

సంవత్సర చందా	రు 25.00
6 మాసములకు	రు 13.00
విడిప్రతి	రు 00.50

శ్రీమతి చేశెట్టి వనజాక్షమ్మ
మహిళా జూనియర్ కళాశాల
కోట - నెల్లూరుజిల్లా
పై కళాశాల తే 3-7-1980 దిన పునఃప్రారంభింపబడును.
C E C మరియు Bi P గ్రూపులలో బోధన కలదు.
పెద్ద్యాల్లు కులముల మరియు వెనుకబడిన తరగతులవారికి ఉచిత హాస్టలువసతి కలదు.
ఇతరులు భోజన ఖర్చులను వారే భరించుకొనుపద్ధతిన హాస్టలువసతి కలదు.
కోట
29-6-80
నల్లపరెడ్డి చంద్రశేఖర రెడ్డి
అధ్యక్షులు
కాలేజి కమిటీ

సినీమయసభ మెరుగులు చూసి మోసపోకండి!

ఉదయం ఎనిమిది గంటలైంది, అప్పుడే స్నానంచేసివచ్చి, ఆఫీసుకు తీసుకెళ్ళవలసిన ముఖ్యమైన ఒక ఫైలు సరిచూ కూర్చున్నాను. రోడ్డుమీద టాక్సీ ఆగిన చప్పుడైంది ఎవరో నాపేరుచెప్పి నాకోసం అడుగుతున్నారు. నేను కుర్చీలో నుంచి లేచేలోపే ఒక కొత్తవ్యక్తి మా గుమ్మం ముందు వచ్చి నిలుచున్నాడు. నాకు నమస్కరించాడు. బయట టాక్సీ ఎదురుచూస్తూవుంది 'నాపేరు రాఘనాథం' అన్నాడు.

'లోపలికివచ్చి కూర్చో'మని అల్లిక పూరిపోయున్న ఒక వైరు కుర్చీ చూపించాను. అతను కూర్చున్నాడు. అతన్ని పరీక్షగా చూశాను. అయిదున్నర అడుగు లుంటాడు. మనిషి పచ్చగా వున్నాడు. చేతిలో గోల్డ్‌ఫ్లేక్ కింగ్స్ ప్యాకెట్ వుంది. టెరీకాటన్ షర్ట్, ప్యాంట్-ఖరీదైన బట్టలు, మనిషి ఖరీదుగానే కనిపించాడు.

సినీనటులు కావాలని మద్రాసుచేరే యువతీ, యువకుల్లారా- మీలోఎందరెందరు ఏ ఎక్స్‌ట్రా సప్లయర్ గుమ్మంముందు పడిగాపులు గాస్తున్నారో తెలుసుకున్నారా? తెలుసుకొనే రైలు ఎక్కండి!

'ఎక్కడనుంచివచ్చారు?' అని ప్రశ్నించాను. జవాబుగా జేబులోంచి ఒక ఉత్తరం తీసి నాకిస్తూ-'సుబ్బారావుగారు పంపించారు' అన్నాడు.

'ఏ సుబ్బారావు?' అన్నాను, వెంటనే ఆ సుబ్బారావు గుర్తురాక.

అతను కంగారుపడినట్లు కనిపించాడు, ఉత్తరం తీసి చదివాను.

ప్రియమైన పాదుషా,

కులాసాయేగదా? ఈఉత్తరం తెస్తున్న అబ్బాయి సినిమాలలోనటించాలని ఉత్సాహ పడుతున్నాడు. మంచిరూపంవుంది ఎలాగైనా ఇతనికి సినిమాలలో అవకాశం ఇప్పించు. నీవలుచుకుంటే నాకుతెలుసు.

—సుబ్బారావు.

ఈ సుబ్బారావు ఏ సుబ్బారావో నాకింకా అంతుపట్టలేదు. నా సన్నిహిత మిత్రులొకరున్నారు గుంటూరులో సుబ్బారావని. కానీ యిది వారి చేతిరాతకాదు. వారెప్పుడూ నాకిటువంటి ఉత్తరాలు రాయరు. ఇంకో సుబ్బారావున్నాడు. యిక్కడే ఎడిటింగుశాఖలో పనిచేస్తాడు అతనా? తాడికొండలో కోళ్ళఫారం పెడు తున్న వెంకటసుబ్బారావుగారా? విజయవాడ లారీఓనరు సుబ్బారావుగారా, రాజమండ్రి కమర్షియల్‌టాక్స్ ఆఫీసరు సుబ్బారావా? ఏమీతేల్చుకోలేకపోయాను.

"మీరెలాగైనా నాకుసాయంచేయాలి సార్. ఈ ఉపకారంచేస్తే మీ మేలు జన్మలో మరచిపోను," అన్నాడు తాను నిశ్శబ్దాన్ని భంగపరుస్తూ.

—కొరవ 11వ పేజీలో

ప్రశ్నోత్తరావళి

డి. పద్మ, నెల్లూరు

ప్ర: సావిత్రి ఈ సినిమాలలో ఎక్కువగా రావడంలేదు. నిర్మాతలు తీసుకోవడం లేదా లేక ఆరోగ్యం బాగులేదా?

జ: ఏ కళాకారుడికైనా ఉచ్ఛదశ కొంత కాలమే వుంటుంది సాధారణంగా. ఆ మహానటి తెరమరుగుకు వెడిపోకుండా తల్లివేషాలిచ్చి వెలుగులో నిలపడానికి దాసరివంటి దర్శకులు ప్రయత్నం చేస్తున్నదశలో ఆరోగ్యం బాగా దెబ్బతిని ఆమె ఆసుపత్రిపాలైంది. ఇంకా కోలుకోలేదు.

ఓ. చెంచయ్య, నెల్లూరు

ప్ర: ఈమధ్య 'అన్నపూర్ణా' బేనర్ మీద చిత్రాలు తీయడంలేదెందుచేత?

జ: ఏ అన్నపూర్ణ? నాగేశ్వరరావుగారిదా, దుక్కిపాటిగారిదా? మీ ఉద్దేశమేదైనా ఈరెండుసంస్థలూ సినిమాలు తీస్తూనే వున్నాయి. అన్నపూర్ణ స్టూడియోస్ చిత్రాలు "బుచ్చిబాబు" అంతకుముందు "కల్యాణి" విడుదలైన విషయం మీకు తెలియదా? దుక్కిపాటి మధుసూదనరావుగారు ఒక తమిళ చిత్రం తీస్తూ బిజీగావుండి తెలుగు సినిమా తీయలేకపోయారు. ఈమధ్య కె. రాఘవేంద్రరావు దర్శకత్వంలో త్వరలోనే ఒకచిత్రాన్ని ప్రారంభిస్తున్నారు.

డి. సుబ్బయ్య, చిట్టిగుంట

ప్ర: ప్రియమైన ఎడిటర్ అయిన పాదుషా గారికి, ...నాకు మీ ఫోటో పంపండి.

జ: అయ్యా సుబ్బయ్యగారూ మీరు నన్ను 'చలనచిత్ర' అనే 'ఏడుబ్రహ్మా'ని చేసేస్తున్నారు నేను అమితాబ్ రైతుకి ఎడిటర్ని కాదు. మా శ్రీరామమూర్తి గారికి ఈవిషయం తెలిస్తే కానవమండలిలో తీర్మానం తీసుకొచ్చి....యిక నా ఫోటో....యేం చేసుకుంటారు సార్, ముప్పయ్యేళ్ళ వాణ్ణి, యిద్దరుపిల్లల తండ్రిని!

ప్ర: రామారావు. కృష్ణ. కృష్ణంరాజుల అడ్రసులు....

ప్రశ్నోత్తరావళి

పాఠకులు తమ ప్రశ్నలను ఈ క్రింది చిరునామాకు పంపాలి.

పాదుషా
17, LAXMI COLONY
T. NAGAR
MADRAS-600 017

జ: అవశ్యం చెబుతాను ఎన్. టి. రామారావు, 28, బజుల్లారోడ్, టి. నగర్ మద్రాసు-600 017. కృష్ణ, కృష్ణంరాజుల చిరునామాలు ఇటీవలనే జమీన్ రైతుకో యిచ్చాను, రెఫర్ చేయండి.

ఓ. కనకం, నెల్లూరు

ప్ర: ఈమధ్య ఎన్. టి. ఆర్. గారి సొంత చిత్రాలన్నీ ఫ్లాప్ అవుతున్నాయెందుకు?

జ: ఆయన సొంతచిత్రాలు కానివి కూడా విజయవంతమవుతున్నాయెందుకు?ఐనా

—కొరవ 11వ పేజీలో

రావణుణ్ణి రాక్షసంగాచూపిన కలియుగ రావణాసురుడు

ప్రసాద్

పురాణాలను, మరీ ముఖ్యంగా రామాయణాన్ని 'సోషల్ ఎక్స్‌ప్లాయిటేషన్' చేయడంలో బాపు సిద్ధహస్తుడు. సిద్ధహస్తుడనేమిటి, అసలా 'డిగ్నిఫైడ్ కాపీయింగ్'ను 'ఇన్వెంట్' చేసి చిత్రపరిశ్రమలోకి 'ఇంజెక్ట్'చేసినవాడు కూడా ఆయనే. తర్వాత తర్వాత ఆ 'కాపీగాళ్లు' చాలామంది అలపించారుకాని, ఆవేవీ బాపు బొమ్మలవలె ప్రజాదరణపొందలేదు. ఒలనాటి అందాలరాముడునుంచి నేటి కలియుగరావణుడిదాకా బాపుతీసిన ప్రతిచిత్రంలోనూ పురాణాల వాసనలు ఘుమాళిస్తూవున్నాయి.

కోకనుమూస్తేచాలు, మనస్సు పాడుచేసుకునే కామాతురుడు-పులిరాజు (రావుగోపాలరావు). ఈ మదనగోపాలుడిచేత నూటొక్క కన్నెరికాలు చేయిస్తానని శపథం తీసుకున్న మంత్రి (అల్లురామలింగయ్య) పులిరాజు ఫారెస్టుకంట్రాక్టరు. ఆఅడవిలో అతను మృగాలకు, మనుషులకు కూడా రాజే. ఆ చుట్టుప్రక్కల పులిరాజు పంజాదెబ్బ చవిచూడనివ్యక్తి, అతడి కామార్తికి బలికాని పడతిలేదు. అటువంటి రాక్షసుడి చేతిలో పడుతుంది. సీతమ్మతల్లి వంటి జానకి. ఆమెను మాయచేసి, తన అడవి కోటలో చెరపెడ్తాడు. జానకి భర్త మురళీమోహన్, నేస్తం శ్రీధర్, కొడుకు బేబీ తులసి కలసి జానకిని విడిపించడానికి ఎత్తుకుపై ఎత్తులువేసి, రకరకాల వేషాలు, ఫైటింగులుచేసి, కథంసీన్లో విజయం సాధిస్తారు. పులిరాజు 'కోకపిచ్చి'కి బలైన పడతులందరూ, తమ కోకలతోనే కట్టి, నానా చిత్రహింసలు పెట్టి, ఆతడి చేతనే అతడి ప్రాణం తీయిస్తారు. ఇదీ కథ.

ఈకథలో రావణాసురుడెక్కడున్నాడో మనకర్థంకాదు. రావణుడు సీతమ్మను చెరబట్టాడేకాని, కనిపించిన స్త్రీనెల్లా చెరబట్టి, చెరిచినట్లు ఎక్కడా వినలేదు. రావణుడేకాదు, పురాణాలలోని ఏఅసురాసురుడు కూడా ఇల్లా బరితెగించి ప్రవర్తించినట్లు ఎక్కడా దాఖలాలులేవు ఏ నరకాసురుడో, లేక హిరణ్యాక్షుడో ఇట్లా ప్రవర్తించివుండవచ్చు. కానీ, వాడుకూడా ఇంత క్రూరంగా వుండివుంటారని నేననుకోను.


నేను చెప్పదలచుకున్నది ఇదికాదు. రావణుడు రాక్షసుడు కావచ్చునేమోకాని, అతనిలో రాక్షసలక్షణాలు అంతగాలేవు. ఒక్క సీతమ్మ విషయంలోతప్ప, ఇంకెక్కడా రావణుడు రాక్షసంగా ప్రవర్తించలేదు. సీతమ్మను చెరబట్టిందికూడా కామం కళ్ళుమూసుకపోయి కాదుకదా! మరి అటువంటి రావణుడికితో, ఈ పులిరాజుని పోల్చడం, చిత్రానికి కలియుగ రావణాసురుడనిపేరు పెట్టడం, ఆ రాక్షసరాజును కించపరచడమేకదా! ఏ కలియుగ రాక్షసుడనో, పేరుపెట్టివుంటే ఏబాధావుండేదికాదు. రావణాసురుణ్ని ఈ కామరాక్షసుడితో పోల్చడమే బాధగావుంది.

చిత్రంకూడా ఏమంత గొప్పగాలేదు. బాపుముద్ర అసలులేదు. బాలూమహేంద్ర ఫోటోగ్రఫీలో చిత్రం మొత్తం కొట్టుక

—కొరవ 11వ పేజీలో

KELVINATOR
REFRIGERATOR
కెల్వినేటర్ రెఫ్రిజిరేటర్స్
165 Lts 286 Lts
మా వద్ద లభించును.
సేల్స్ అండ్ సర్వీసు :
బాబు ఎలక్ట్రానిక్స్
కాపువీధి – నెల్లూరు
ఫోన్: 1212 అండ్ 78

భవన నిర్మాతలు ఎన్నుకునేది



చార్మినార్
ఆస్‌బెస్టాస్ సిమెంట్
డోరియా రేకులు
○ మన్నికైనవి
○ వాతావరణంవలన చెక్కుచెదరనివి
○ అగ్నిని నిరోధించగలవి
○ చౌకా అయినవి
హైదరాబాద్ ఆస్‌బెస్టాస్
అత్యధికంగా అమ్ముడుపోతున్న, ఎగుమతి చేయబడుతున్న భారతదేశపు ఆస్‌బెస్టాస్ సిమెంట్ ఉత్పాదనలు
దేవిరెడ్డి నమ్మాళ్వార్ రెడ్డి
ఎ. వెంకటేశ్వరులు అండ్ సన్స్
రావు అండ్ కుమార్
నక్షత్రాద్రి ఏజెన్సీస్
ఎమ్. రామకృష్ణ రెడ్డి
టంగుటూరు గురవయ్య అండ్ కంపెనీ
లక్ష్మీ ఐరన్ కంపెనీ
పక్కిచెర్ల వీరయ్య
రహీమ్ టింబర్ డిపో
8914

అన్నా రెడ్డిపాళెం రైతు ఎకరాకు మూడు పుట్లు పండించాడట!

జిల్లావార్తలు

(2 వ పేజీ తరువాయి)

డిగ్రీ పట్టా పొందిన వారందరికీ ఉద్యోగాలు కల్పిస్తామని ప్రకటించారు. ఆ మాటకు వస్తే ఇంజనీరింగ్ పట్టా పొందిన వారిలో కూడా చాలా మంది ఉద్యోగాలు లేక ఖాళీగా ఉన్నారు. ఇంజనీరింగ్ పట్టా పొందిన వారికి ఉద్యోగాలు కల్పించడం ప్రభుత్వానికి సాధ్యం కాదని ముఖ్యమంత్రి చెప్పారు. ఇంజనీరింగ్ పట్టా పొందిన వారు ఉద్యోగాలు కోరుకోకుండా స్వయం ఉపాధి పథకాలను చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీ ఎ. వి. సుబ్బారావు, జిల్లా ఎస్.పి. శ్రీ ఎ. వి. రమణారెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ ఎ. వి. సుబ్బారెడ్డి, ఎమ్మెల్యేలు శ్రీ ఎ. వి. సుబ్బారెడ్డి, శ్రీ ఎ. వి. సుబ్బారెడ్డి, శ్రీ ఎ. వి. సుబ్బారెడ్డి,

సినీమయసభ (9వ పేజీ కొరవ)

'మీరు యెంతవరకు చదువుకొన్నారు?' అడిగాను.

'ఎస్సెల్సీ ఫెయిలయ్యానుసార్, లెక్కల్లోపోయింది'

'నాటకాలేమైనా వేశారా?'

'లేదండి.'

''పోనీ నాటకాలువేసే సంస్థలో కార్యకర్తగనైనా పనిచేశారా?''

''లేదుసార్, సినిమాలలో వేయడానికి నాటకాల అనుభవం, చదువు అక్కర్లేదని నా నమ్మకంసార్'' అన్నాడు. అతను పిచ్చైనంత త్వరగా యిక్కడినుంచి వెళ్ళిపోయి, సినిమాలో నటించాలని తొందర పడుతున్నాడని అతను మాట్లాడిన తీరుని బట్టి గ్రహించాను

''పోనీ, ఫిలిం ఇనిస్టిట్యూట్‌లో చేరి ట్రెయినింగ్ తీసుకోకూడదు?'' అన్నాను సరైనదారి చూపించే ఉద్దేశంతో.

అతను అసహనంగా కుర్చీలో కదిలాడు. ముఖం మహాయిబ్బందిగా పెట్టాడు ఈలోపు మాయావిడ కాఫీలు తెచ్చింది. అతనికొక కప్పు అందించాను.

''నా అభిప్రాయం.... ఈ హీరోలందరూ యే ఇన్‌స్టిట్యూట్‌లో చదివారుసార్; ....మీరొక ఉత్తరం యిస్తేచాలు, తప్పకుండా పని జరుగుతుంది—'' ఉత్తరాని కేందాగ్యం? ఒక కాగితం ముక్క. అది కాలంతోపాటు జీర్ణమై, చిరగడం తప్పితే, అతనిపని జరగదని నాకుతెలుసు. అతనికి ఎలా నచ్చచెప్పడం? ఒక ఉత్తరం రాసి సంతకంచేసి అతని చేతికిచ్చాను. అలాంటి ఉత్తరాలు కనీసం పాతికైనా, యిటువంటి ఉత్సాహవంతుల బలవంతం మీద యిచ్చివుంటాను. ఒక్కరికైనా నా సిఫారసు ఉత్తరాల వల్ల వేషం దొరికినట్టు నాకు గుర్తులేదు. నాకు కొందరు నిర్మాతలు, దర్శకులు, హీరోలు బాగా తెలుసుననేది నిజమే కానీ, వారిమీద సిఫారసులు రుద్దడం నాకే ఇష్టంవుండదు.

రామనాథం నాదగ్గర ఉత్తరం తీసుకొని, ఒక కలర్ సినిమాలో హీరో వేషం దొరికినంత ఆనందించి వెళ్ళిపోయాడు.

రెండుమూడు నెలలు గడిచాయి. ఆ రోజు సాయంత్రం ఆరు గంటలైంది. ఆఫీసునుంచి అప్పుడేవచ్చి స్నానంచేస్తున్నాను. నేను స్నానాలగదిలో వుండగానే మాయావిడ కేకవేసింది, మీకోసం ఎవరో వచ్చారని. లెక్కప్రకారం ఆసాయంత్రం 'జాతిర' దర్శకుడు రఘు సత్యం రావాలి యింటికి. వెళ్ళిచూశాను. సత్యంకాదు. అతనే! నన్నుచూడగానే లేచాడు కుర్చీలోనుంచి. కూర్చోమని కంగారుగా చేత్తో సైగచేశాను. అతను కుర్చీలో కూలబడ్డాడు. కొద్దిమీదికి చూశాను టాక్సీవంటిది ఏమీ కనిపించలేదు. నాఆలోచనని గ్రహించినట్టున్నాడు. వాహినీనుంచి నడిచివస్తున్నాసార్ అన్నాడు. ఆస్వరం ఎక్కడో నూతిలోని గొంతులావుంది. ముఖానికి కళ్ళు తోచలేదు. కళ్ళు లోతుకు పీక్కుపోయి ఎండిపోయి గుంటల్లావున్నాయి. గడ్డం బాగా పెరిగివుంది. రాకేష్‌రోషన్ క్రాపు పెరిగినగడ్డంలో కలిసిపోయింది అతన్నిచూస్తే గడిచిన రెండుమూడురోజులుగా ఏమీ తిన్నట్లనిపించలేదు. లోపలికి వెళ్ళి రెండుచపాతీలు తెచ్చియిచ్చాను. మొహమాటపడకుండా త్వరత్వరగా తిన్నాడు. టీ యిచ్చాను. తాగి కొంత కుదుటపడ్డాడు.

''ఎలావుంది, మద్రాసు సినిమా ప్రపంచం?'' అని అడిగాను సౌమ్యంగా.

అతను తల దించుకున్నాడు.

'ఆంజనేయులు అని ఎక్స్‌ట్రా సప్లయరొకాయన అప్పుడప్పుడూ పిలిచేవారు. ఈ మధ్య అన్నీ అవుట్‌డోర్లే. యిక్కడ పనేదొరకడంలేదు' అన్నాడతను.

ఒక పాతిక అప్పుగా యిస్తే, ఆంజనేయులు కాల్‌షీట్ చెప్పగానే తెచ్చిస్తాను సార్ అన్నాడు. లదినెలాఖరు, నాజేబులో చిల్లర తప్ప యేమీ వున్నట్టులేదు. మాయావిడ తన 'యింటి బడ్జెట్' నుంచి ఒక పదిరూపాయలు కేటాయించింది. అతనికిచ్చాను. నమస్కరించి వెళ్ళిపోయాడు పల్లవన్ ట్రాన్స్‌పోర్ట్ వారి బస్‌స్టాప్‌కేసి!

మద్రాసులో ఇటువంటి రామనాథాలు రోజూ రైళ్ళు దిగుతూనే వుంటారు. సినిమా ప్రపంచం ఒక మాయాలోకం, ఇంకా చెప్పాలంటే మయసభ. ఇక్కడ 'పుట్టుకతోనే కళాకారుడు' అన్నమాటకి అర్థంలేదు. శక్తి సామర్థ్యాలకంటే, చొరవ, పరిచయాలు, ముఖ్యం. మద్రాసులో, నటీనటులు కావాలనీ, గాయకులు కావాలనీ, రచయితలు కావాలనీ మద్రాసు కలకత్తా, బొంబాయి వంటి సినిమానగరాలకు చేరే వందలాది మంది యివ్వాళ యే ఎక్స్‌ట్రా సప్లయరు యింటిముందు పడిగాపులుకాస్తున్నారో యెవరూచెప్పలేరు కొందరికి అవకాశాలు కలిసివస్తాయి. ప్రతిభను గుర్తించి, వెలికితెచ్చే నిర్మాతలు దర్శకులూకూడా వున్నారు. అటువంటి వారికి తారసపడిన ప్రతిభావంతులకి మాత్రమే అవకాశాలొస్తుంటాయి.

సర్కారో, మెయిలో యెక్కేముందు యువతీయువకులు ఈ కఠిన వాస్తవాలను ఒకసారి గుర్తు చేసుకోవడం మంచిది.

"పాదుషా"

★

YUSUFF DRESSES

యూసఫ్ డ్రెస్సెస్

19, జలగం వెంగళరావు బిల్డింగ్స్,

ట్రంకురోడ్ - నెల్లూరు

ఫోన్ : 1886.

పలువిధములైన రెడీమేడ్ దుస్తులు, గౌన్లు, మాక్సీలు మినీ ఫ్రాక్స్, బ్రైడ్‌లాన్, బాబా సూట్స్ లంగాలు, బనియన్లు, స్కూల్ యూనిఫారములు సరిక్రొత్త రకములు, అధునాతన డిజైనులలో వివిధ వయస్సులలోని వారికి అందుబాటులో లభించును.

హోల్‌సేల్ ధరలకుకూడా మావద్ద లభించును.

కిడ్స్ లుంగీలు, మైలేడీ ట్రౌసియర్స్ మా ప్రత్యేకత.

ఒకసారి విచ్చేయండి!

పప్పు ధాన్యాలు

(4వ పేజీ కొరవ)

హెక్టారుల భూమిలో పెసరపంటను పండించాలని నిర్ణయించబడింది. అంతేకాక మరో 170 లక్షల హెక్టారుల మెట్టభూములలో హెక్టారుకు 50 కి.గ్రా. వంతున డైఅమోనియం ఫాస్ఫేటును ఉపయోగించి, ఎక్కువ పంట పండించవలెనని నిర్ణయించారు.

దీనివలన పెసర 7 లక్షల 90 వేల టన్నులకుబదులుగా 14 లక్షల టన్నులకు పెరగగలదని అంచనావేయబడింది.

1982-83 నాటికి ఈపంట 18 లక్షల 40 వేల టన్నులకు పెరగగలదు.

—(ఐ.సి.ఎ.ఆర్.)

★

రావణాసురుడు

(8 వ పేజీ కొరవ)

నచ్చారేకానీ, దర్శకత్వప్రతిభ, ముళ్ళపూడి మాటల పస మునుపటిచిత్రాలకొవకు చెందనే చెందవు. నోటిలోనానే పాటలుకూడా ఏవీలేవు.

నటనలో రావుగోపాలరావు తన సహజ ప్రతిభను మరొకసారినిరూపించుకున్నాడు. ఒక ముఖ్యపాత్రలో దీపవుంది. దీపలోని 'సెక్స్‌అప్పీల్'ను బాపు బాగా బయటపెట్టాడు. శారదలోని 'తలపండిన నటనాశక్తి'ని దర్శకుడు వినియోగించుకోలేకపోయాడు. అల్లురామలింగయ్య, శ్రీధర్, బేబీ తులసి బాగా నటించారు.

మొత్తమ్మీద, బాపుకినచ్చిత్రంగాలేదిది. ఫోటోగ్రఫీ ఏ మాత్రం చెడివుండినా, చిత్రం కూడా చెడిపోయి వుండేది. దర్శకత్వాన్ని ఇతర సాంకేతికశాఖలు రక్షించవలసి రావడం - బాపువరకుచూసినా తీరని అవమానమే కదా!

★

ప్రశ్నోత్తరావళి

(8 వ పేజీ కొరవ)

'అక్బర్, సలీం, అనార్కలీ' తప్ప రామారావుగారి సొంతసినిమా యేమి ప్లాపయింది ఈ మధ్య!

సి. వి. రమణారెడ్డి, నెల్లూరు

ప్ర: రామారావు, నాగేశ్వరరావు ముసలివారయినారు కదా, యింకా ఎందుకంటీ సినిమాల్లో నటిస్తున్నారు. 'కృష్ణారామా' అనుకొంటూ యిల్లో కూర్చోక?

జ: 'కృష్ణారామా' అంటూ యింట్లోకూర్చోవలసిన వృద్ధులే మీరు చెప్పిన నటులసినిమాలు బ్లాకుటిక్కెట్లు కొని మరీ చూస్తూవుంటే, వాళ్ళని నిర్మాతలు ఇంట్లో యెలా కూర్చోనిస్తారు? కాగా గ్రెగొరీపెక్ 70 దాటికూడా యిప్పటికీ హీరో వేషాలే వేస్తున్నారు. ఈ మధ్యనే 'సీవుల్ఫ్స్' (సముద్రపు తోడేళ్ళు)షూటింగు కోసం ఇండియా వచ్చి వెళ్ళారు. లారెంస్ ఒలివర్ కాల్మన్ అరవై దాటినతరువాతకూడా 20 ఏళ్ల హీరోయిన్లతోనే నటించి, అమరరాంతం అందగాడైన మానసచోరుడుగానే వున్నారు. డేవిడ్ నివెన్ కూడా డెబ్బయ్యేళ్ళు దాటినా యువనటుడే. హంఫ్రీ బోగార్ట్, మన ఇరుగునటుడు ఎం. జి. రామచంద్రన్, హిందీ నటుడు దేవానంద్-యిలా ఉదాహరణలు కోకొల్లలు. ఇదంతా రామారావు, నాగేశ్వరరావులని సమర్థించడానికి కాదు మాసేవాళ్ళకు అభ్యంతరం లేనంతకాలం వేసేవాళ్ళకూ వుండదు.

★

శ్రీ కోదండరామస్వామివారి దేవస్థానము

బుచ్చిరెడ్డిపాళెం

ప్రకటన

బుచ్చిరెడ్డిపాళెం గ్రామములో వేంచేసియుండు శ్రీ కోదండరామస్వామివారి దేవస్థానమునకు, ఆత్మకూరు తాలూకా ప్రస్తుత పొదలకూరు తాలూకా, విరూరు గ్రామములో వుండుకొన్న (పాత టి. డి. నెం. 908 రు) పట్టానెం. 484 రు దాఖలా మాగాణి సర్వేనెం. 687 రు యె 2.00 బు నెం. 690 రు యె 2.94 సెంట్లు వెరశి యె 4.94 ల భూములు కవులుదారుగా యుండిన శ్రీ పెన్నా రామిరెడ్డిగారి కుమారుడు రాఘవరెడ్డి ఇటీవల చనిపోయినట్లు తెలిసినది. అందుచేత పైన నమూదైన భూములు దేవస్థానం తరపున మేము స్వాధీనము చేసుకోవడమైనదనీ, సదరు భూములలో యెవరుగాని ప్రవేశించగూడదనీ యిందుమూలకముగా యావన్మందికి తెలియజేయడమైనది

డి. యం. క్రిష్ణారెడ్డి

హెరిడిటరి మేనేజింగ్ ధర్మకర్త,

బుచ్చిరెడ్డిపాళెం

ఇల్లు అమ్మబడును

నెల్లూరు, మూలపేటలో దేవాలయం దగ్గర మునియప్పనిశెట్టి వీధి, డోరు నెం. 20/221 యిల్లు షుమారు 25 అంకణములు, ఖాళీస్థలం షుమారు 65 అంకణములు అమ్మబడును.

—వివరములకు—

పూజారి సుబ్రహ్మణ్యం

అదే యింట్లో

కడప సబార్డినేటు జడ్జిగారి కోర్టులో

O. P. No. 75/80

1. పి. వెంకటలక్ష్మమ్మ, 2. నారాయణమ్మ, 3. రాజేశ్వరి. 2, 3, పిటీషనరు మైనర్లు సంరక్షకురాలు పి. వెంకటలక్ష్మమ్మ, కల్పసాడు, బద్వేలు తాలూకా

—పిటీషనర్లు.

పై పిటీషనర్లు సక్సెషన్ సర్టిఫికేటు కోరుచూ పై కోర్టులో దావా దాఖలుచేసి వున్నారు. ఎవ్వరికైన అందునుగురించి అభ్యంతరమున్నయెడల వారు 21-7-80 తేదిన పై కోర్టులో తెల్పుకోవచ్చును. లేనంతట వరోక్షములోతీర్మానించబడును.

—ఎ. నరసింహారావు, అడ్వకేటు

నంద్యాల ప్రి. డి. ము. కోర్టులో

O. S. 375/78 E. P. 62/80

సుబ్రాయి వెంకటరమణరావు —అర్జీదారుడు

చింతల పుల్లయ్య —రెస్పాండెంటు

—వేలం ప్రకటన—

ఈ నెంబరులో వాది డిక్రీ మొత్తము ఖర్చులుక్రింద తే 26-7-80 దిన ప్రతివాది తాలూకు షెడ్యూలు దాఖలా స్థిరాస్తి పగలు 11 గంటలకు వేలం షరతులకు లోబడి వేలం వేయుదురు. కావలసినవారు వచ్చి సవాలు పాడవచ్చునని తెలియపడమైనది.

—షెడ్యూలు—

కర్నూలు డి. నంద్యాల గ్రామము, నంద్యాల పబ్ డి. లో చేరిన మ్యునిసిపల్ నెం. 95ఎ/25 పేరునెంబరుగల యింటికి చెక్కుబందీ. తూ. చింతల పుల్లయ్య ఇల్లు, బయలుస్థలము, ప. టిపరు రామచంద్రయ్య యిల్లు, ఉ. రోడ్డు, ద. చింతల పుల్లయ్య వగైరాల యిల్లు ఈ దిశలకు లోనైన తూ.ప. 10 గజములు లేక 9.14 మీటర్లు, ఉ.ద. 7 గజములు లేక 6 40 మీటర్లు.

వాది మదింపు : రు 3000.00

అమీనా మదింపు : రు 15000.00

—టి. వెంకటసుబ్బయ్యశెట్టి,

డిక్రీహోల్డరు అడ్వకేటు, నంద్యాల

Prestige ప్రెస్టీజ్

ప్రెషర్ కుక్కర్లు



సేల్స్ అండ్ సర్వీస్

బాబు ఎలక్ట్రానిక్స్

కాపువీధి - నెల్లూరు

ఫోన్ 1212

—ప్రకటన—

నెల్లూరు అఫిషియల్ రిసీవరు ఆఫీసులో కావలి సబ్‌కోర్టు ఐ. పి. నెం. 6/78 దీనుకుర్తి బసవయ్య మరియు సుబ్రహ్మణ్యం, సర్వాయపాళెం, కావలి తా॥

—ఇన్‌సాల్వెంటు

పై నెంబరు ఐ. పి. లో అయా క్రెడిటర్లు ఈ ఆఫీసులో దాఖలుచేసుకొన్న జాకీరుజాపత్రములు ఎవరైనా ఆక్షేపించదలచిన పార్టీ ఆక్షేపణలను ఈ ఆఫీసులో తే 30-7-1980 ది లోగా దాఖలు చేసుకొనవలెను.

—కె. పలపతిరావు,

అఫిషియల్ రిసీవరు, నెల్లూరు

ఒంగోలు సబ్‌జడ్జివారి కోర్టులో

O. S. 32/76 E. P. 84/78

తాలాడి రత్తయ్య —డి. హో.

Vs

బొలిసేటి లక్ష్మీనారాయణ —జె. డి.

—వేలం ప్రకటన—

పై నెంబరులో జె. డి. తాలూకు ఇ.పి. షెడ్యూలుదాఖలా ఆస్తుకాంక్షి వేలంకావలసిన స్థిరాస్తియొక్క వివరము.

నర్సరావుపేట డి.రి. ఒంగోలు స.రి. ఒంగోలు గ్రామములో చేరిన, ఒంగోలు మున్సిపల్ 6వ వార్డు, ట్రంకురోడ్డు, పడమర వైపు, బ్లాకు 6, సర్వే నెం. 416, డోర్ నెం 37-1-268, 269 అసెస్‌మెంటు నెం. 4528, దాఖలా 1438 చ. అడుగుల దానపైన కట్టుచున్న మిద్దెకు హద్దులు తూ. ట్రంకురోడ్డు సైడుకాల్వయీదిశ 15 అ. 6 అం, ద. 416 సర్వే దాఖలా నా తాలూకు దాబామిద్దెయున్నూ, తిరిగి దక్షిణం సర్వే నెం. 417 దాఖలా, వెల్లంపల్లి సుబ్రమ్మ ఆస్తికిన్నీ యీఆస్తికిన్నీ మధ్య జాయింటుగోడ. ఈ దిశ 36 అడుగుల, తిరిగి తూర్పు డిటో. యిప్పుడు 6 అ. 2 అం. తిరిగి దక్షిణం కొంతవరకు డిటో జాయింటుగోడ కొంతవరకు. డిటో జాయింటుగోడ యిప్పుడు 25 అ. 9 అం. ప. బత్తిన నాగయ్యగారి ఇంటిగోడ యీ దిశ 8 అ. 6 అం. ఉ. బత్తిన గురవయ్యగారి స్థలమునకున్నూ ఈ ఆస్తికిన్నీ మధ్య జాయింటుగోడ, ఇప్పుడు 8 అ. తిరిగి పడమర డిటో యీ దిశ 2 అడుగుల. తిరిగి ఉత్తరము సదరు గురవయ్య స్థలమువెంబడి ఈ ఆస్తితాలూకు నా స్వంతగోడ, ఇప్పుడు 13 అ. 6 అం. తిరిగి ఉత్తరం బత్తిన లక్ష్మీనరసింహంగారి యింటికిన్నీ ఈ ఆస్తికిన్నీ మధ్య జాయింటుగోడ, ఇప్పుడు 16 అ. 4 అం. యీ హద్దులలో దాబామిద్దెకోసహా. ఇందులో కట్టబడిన దాబా, తలుపులు, ద్వారబంధములు, సైతస్పుతోసహా.

డి. హో. వ్యాల్యు : రూ 50,000.00

అమీనా వ్యాల్యు : రూ 70,000.00

వేలం వాయిదా తేది : 21-7-80

పర్చేజర్ హియరింగ్ : 28.7.80

—కె. యస్. ప్రసాదరావు,

డాయితరపు అడ్వకేటు

సింహపురి

[5 పేజి కొరవ]

మంది సుమారైనా చేర్రా. సెయింట్ జోసెఫ్స్ తెలుగు మీడియం బాలికల పాఠశాలలో మామూలుగా ఐదువందలమందిని చేర్చుకొంటారట. ఈ ఏడాది విద్యార్థుల సంఖ్యను 700 కి పెంచారు. అంటే ఒక్కో సెక్షన్‌కి దాదాపు ఆరవై మంది ఎక్కువున్నారన్నమాట. ఎ. బి. యం. అంటే 700 మందివుండే విద్యార్థినుల సంఖ్య. సి. ఎ. ఎం. లో కూడా పెద్ద సంఖ్యలో చేరారు.

ఈ స్కూళ్ళతో ఒక సౌకర్యం. ఉపాధ్యాయులు, భవనాలు తదితర సౌకర్యాలన్నీ తగినంతగా వున్నాయి. వీటి ఖ్యాతి అయినా, ఫలితాలలో మాత్రం తగినంత కన్పించడంలేదు.

ఇక ఇంగ్లీషు మీడియం స్కూళ్ళున్నాయి. సెంట్ జోసెఫ్స్‌లో సీటు సంపాదించడమంటే, 'అదిరీ అనుమాన లైలం' తీయడమే సులభంగా వుంటుంది. పెళ్ళ ఖరీదు పిల్లస్కూలు. అందువల్ల అక్కడ రద్దీ సంగతి చెప్పనే అవసరంలేదు.

ఎంతమందికి తెలుసోగాని, వి. ఆర్. హైస్కూలులో కూడా ఇంగ్లీషు మీడియం వుంది. ఇతర స్కూళ్ళకు తీసిపోనంతటి స్థాయిలో వుంది. అదీగాక, ఇక్కడైతే ఫీజుల బెడదకూడా వుండదు. ఇన్ని సౌకర్యాలు వున్నా, ఆ స్కూలులో ఇంగ్లీషు మీడియంకు అంతగా విద్యార్థులు రావడంలేదట. ఏ క్లాసులోనూ 40 కి మించడంలేదట. ఫలితాలు మాత్రం పదవ తరగతిలో 50 శాతం, 7 తరగతిలో 98 శాతం ఫలితాలు వచ్చాయి. ఇంగ్లీషు మీడియంలో ఉచితంగా చదువుచెప్పే పాఠశాల టౌనులో ఇదొక్కటే. అయినా తల్లిదండ్రులు, విద్యార్థులు దీనివల్ల ఎందువల్ల ఆసక్తి చూపడంలేదో తెలియదు.

ఈ హైస్కూలుకు అనుబంధంగా ఒక ఇంగ్లీషు మీడియం కిండర్ గార్టెన్ పాఠశాల పెట్టాలనే ఆలోచన కూడా వున్నదట. ఒక పదాన్యులు దీనికిగాను రెండులక్షల రూపాయలు ఇవ్వడానికి సిద్ధంగా వున్నారట. ఆ పాఠశాల గనుకవస్తే సమస్య చాలావరకు పరిష్కారం అవుతుంది.

ఈ పాఠశాలల సంగతి అటుంచండి. దర్గామిట్టలో దొడ్ల వెంకురామిరెడ్డి జి. వ. హై స్కూలు ఒకటుంది. దానిని బడి అనడంకన్న బందిదొడ్డి అనడం మేలు. అంత దౌర్భాగ్యంగా, దగుల్బాజీతనంగా వుంటుంది ఆ స్కూలు. 400 మందికి సరిపడే విధంగా, నాలుగేళ్ళక్రితం ఆ పాఠశాలం భవనాలుకట్టారు. ఇప్పుడక్కడ విద్యార్థుల సంఖ్య పన్నెండువందల పైమాటే. అంటే సంఖ్య మూడురెట్లు పెరిగిందన్నమాట. కానీ, నాలుగేళ్ళ క్రితం ఎన్ని క్లాసురూంలు, ఎన్ని సెక్షన్లు ఎంతమంది ఉపాధ్యాయులు ఉన్నారో, ఇప్పుడు కూడా అంతమందే వున్నారు. ఒక్కొక్క క్లాసురూములో 150 మంది పిల్లలను బస్తాలోవేసి క్రుక్కినట్లు క్రుక్కుతున్నారు. ఇక తొక్కిడం ఏమిటాక, ఈ ఏడాది నుంచి పాఠశాలను షిప్టు పద్ధతిలో నడుపుతున్నారట. కానీ అయ్యవార్లు ఇతర సమపాయాలుమాత్రం అవే. ఇక అక్కడ పిల్లలకు చెప్పే చదువు, నేర్పే విజ్ఞానం ఏముంటాయి?

జిల్లా కేంద్రంలోవున్న ఒక్కగానొక్క జిల్లాపరిషత్ పాఠశాల ఇది. దీనికూడా అనాథను చేశారు అధికారులు. అసలు ఈ పాఠశాలను తమకు అప్పగించమని మునిసిపాలిటీ అడుగుతున్నదట. వనే మిరా అంటున్నారట. జి. ప. అధికారులు అమ్మ పెట్టదు, అడుక్కు తిన్నివ్వదు అంటారే. అదేఇది. తమకు నిర్వహించడం చేతకానప్పుడు ఇతరలకు ఇస్తే ఏం పోతుంది?

నిర్వహణ సంగతి అటుంచండి, పాఠశాల స్థలాన్నికూడా ఆక్రమించేస్తున్నారు. స్కూలు ఆటస్థలంలో సిమెంట్ గోడవులు కట్టారు. ఇది అక్రమంకాదా?

ఇదీ హైస్కూళ్ళ సీట్ల, గీట్ల కథా కమామీషు. పైవారం ఎలిమెంటరీ పాఠశాలల భాగోతం ఇస్తాం.

*

కావలెను

మా సంస్థలో పనిచేయుటకు ఈ క్రిందివారు కావలెను.

1) L. C. E., L. M. E, L. A. E. ప్యాసు అయినవారు.
2) B. Ed, సెకండరీగ్రేడు ప్యాసయి ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో అనుభవము కలవారు.
3) టైపు షార్టుహాండు ప్యాసయిన గ్రాడ్యుయేటు స్త్రీలు, పురుషులు.
4) డ్రాఫ్ట్సుమెన్ సివిలు, ఫిట్టరు, మోటారు మెకానిక్కులలో ప్యాసయి అనుభవము కలిగినవారు.
5) కాన్వెంటు రిక్షా తొక్కుటకు తెలిసినవారు.
6) ఆఫీసు అటెండర్లు.
7) హాస్టల్‌లో పనిచేయుటకు స్త్రీ వార్డన్లు.
8) కాన్వెంటులో పనిచేయుటకు ఆయాలు.

11—7—80 తేది లోగా అప్లికేషన్లు పంపేది.

రొటేరియన్ పొమ్మినన్ సుబ్రహ్మణ్యం
ప్రెసిడెంటు
సర్వోదయా విద్యాసంస్థలు దారకాసు - నెల్లూరు

మోసపోకండి!

నెల్లూరు పౌరులకు
విమల్ మిల్లువారి విజ్ఞప్తి!

నెల్లూరు పట్టణములో మా విమల్ మిల్లు పేరుతో మోసపు వ్యాపారస్తులు తయారైనారు. వారి మోసపు మాటలకు, మోసపు తగ్గింపు ధరలకు నెల్లూరు ప్రజలు మోసపోవద్దని మేము మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాము.

మీ మనోభావాలకు తగినట్లు మా విమల్ మిల్లులో తయారగు సూటింగులు, షర్టింగులు, చీరలు, డ్రెస్ మెటీరియల్స్ మిల్లువారు నిర్ణయించినధరలకే మీకు అందజేయు, మా అనుమతి పొందిన

ఏకైక అథరైజుడు షోరూం

విమల్ శిల్క్ హౌస్
కాపువీధి,
నెల్లూరు.

మేము-మీరు

(3 పేజి కొరవ)

వాను. ప్రజలక్కడనుచూసి నేను, అక్కడి మిషనరీ సిస్టర్సుతోకలిసి 'వాన పిరవ్వ' ప్రార్థనచేశాము. వెంటనే వానలు కురిసాయి.

సంస్కృతంలోకూడా వానలుకురిపించే శ్లోకాలున్నాయి. ఋగ్వేదంలోని 'శః నోహ....' అన్నశ్లోకం వానకొరకు వ్రాసినదే.

ఇటువంటి ప్రార్థనలు ఎవరైనా ఒక కూటమిగా ఏర్పడి, చిత్తశుద్ధితో కొనసాగిస్తే వానలు తప్పకకురుస్తాయని నా నమ్మకం.

కోవూరు —'సంచారి'.

★

శ్రీ భీమేశ్వర ప్రాచ్య కళాశాల

విద్యానగర్ (పోస్టు) - వాకాడు (నెల్లూరు జిల్లా)

పై కళాశాల జూలై 7 వ తేది పునఃప్రారంభింపబడును.

ప్రి-డిగ్రీకోర్సులోనికి విద్యార్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. 10 వ తరగతిలో ఉత్తీర్ణులయిన విద్యార్థులు ఈ కోర్సులో చేరుటకు అర్హులు. ఇంగ్లీషు, హిస్టరీ, తెలుగు పాఠ్యాంశములుగా నుండును. జనరల్ ఇంటర్ మీడియట్ ఆర్ట్సు విద్యార్థులకు గల విద్యావకాశములు, ఉద్యోగావకాశములు ఈ కోర్సు చదివినవారికిని గలవు. ట్యూషన్ ఫీజులులేవు.

10వ తరగతిలో తప్పిన విద్యార్థులను ఎంట్రన్సు కోర్సులో చేర్చుకొనెదరు. తెలుగుసంస్కృతములలో మొత్తము 160 మార్కులు తక్కువకాని విద్యార్థులు ఈ కోర్సులో చేరుటకర్హులు.

దరఖాస్తుఫారములు రూ. 2 లు ప్రిన్సిపాల్‌వారికి యం. ఓ. ద్వారాగాని, వ్యక్తిగతముగాగాని చెల్లించి పొందవచ్చును. దరఖాస్తుఫారములు ఆఫీసుకు చేరుటకు ఆఖరుతేది జూలై 25.

ఉత్తమవిద్య, అత్యున్నత క్రమశిక్షణ మా విద్యాసంస్థ లక్ష్యములు.

యన్. పద్మనాభరెడ్డి
కరెస్పాండెంట్

జనవాణి

(3 వ పేజికొరవ)

ఎక్కరాదనే నిబంధన ఏమీలేదు ప్రయాణీకుల వద్దనుంచి ఒక్క పైసా కూడా వసూలు చేయరు. ఈ సౌకర్యంవల్ల ఆస్పత్రులలో పనివుండే పేద మధ్యతరగతి ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతున్నది.

ఇట్లాంటి ఉచిత బస్సును నెల్లూరు ఆస్పత్రులకోసం ఎందుకు నడపకూడదు? దానివల్ల ఎంతటి మహోపకారమో మాటల్లో చెప్పగలమా? నెల్లూరు దాతలకు దానశౌర్యాలకు పెట్టింది పేరంటారు. అటువంటి నెల్లూరులో, ఇట్లాంటి మానవ సేవా కార్యక్రమం ప్రారంభం కాకపోవడం ఆశ్చర్యమే! అందులోనూ, పెద్దాస్పత్రికి వెళ్ళే బీదరోగులు నెల్లూరు టౌన్‌బస్సులలో అనుభవిస్తున్న నరకయాతనచూస్తూ కూడా ఊరకుండడం ఏమిటి? ఉచితబస్సు కాకపోతే పోయింది, కనీసం ఆస్పత్రికి ఉదయంపూట రోగులకు ఒక ప్రత్యేక టౌన్ బస్సు నడపకూడదా? నెల్లూరీయులు ఆలోచించాలి.

తిరుపతి -కృష్ణచైతన్య

★

BHARAT Engg. Corp'n

16/608 & 609, Subedarpet Road
NELLORE

*

ప్రఖ్యాతిగాంచిన

G. E. C, A. E. I, ELLEN

మోటార్లు, మోనోబ్లాకులు, పంపులు

నెల్లూరుజిల్లా ఎస్. ఎఫ్. డి. ఏ. (Small Former's Development Agency) వారిచే అప్రూవ్ కాబడినది.

జి. ఇ. సి, ఎ. ఇ. ఐ, ఎల్లెన్

(మోటార్లు, పంపులు, మోనోబ్లాకులు)

కంపెనీలకు నెల్లూరు జిల్లాకు మేము అథరైజుడు డీలర్లమని తెలుపుటకు సంతసించుచున్నాము.

★ SFDA స్కీముక్రింద గాని ★ LMB వారి ద్వారా గాని
★ నేషనలైజ్డ్ బ్యాంకులద్వారా గాని మేము వెంటనే డెలివరీ యివ్వగలము.

మావద్ద స్టాక్ రెడీగావున్నది.

భారత్ యింజనీరింగ్ కార్పొరేషన్
సుబేదారుపేట రోడ్ - నెల్లూరు - 524 001
ఫోన్ : 332

Edited, Printed & Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, Thipparajuvari Street, Nellore(AP)